జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ ఆదివారం 25 జనవరి 2026 సంపుటి : 01 సంచిక : 1 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## గవర్నర్ పదవిని అవమానించారు

- తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్
- సమావేశాలు ప్రారంభమైన మొదటిరోజున ఆర్ఎన్ రవి ప్రసంగించకుండా గవర్నర్ పదవిని అవమానించారు.
- గతంలో ఏ గవర్నర్లు కూడా ఇలా ప్రవర్తించలేదు
- మాజీ సీఎంలు అన్నాదురై, కరుణానిధి, ఎం.జి.రామచంద్రన్, జయలలిత చూడని రాజకీయ సంక్షోభాన్ని తాను ఎదుర్కొంటున్నా



## అమెరికాలో మంచు తుపాను విలయతాండవం

- 16 రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ, 8,000 విమానాలు రద్దు!
- అమెరికాను ముంచెత్తుతున్న భారీ మంచు తుపాను
- దాదాపు 20 కోట్ల మంది ప్రజలపై తీవ్ర ప్రభావం
- 16కు పైగా రాష్ట్రాల్లో స్టేట్ ఆఫ్ ఎమర్జెన్సీ విధింపు
- వారాంతంలో 8,000కు పైగా విమాన సర్వీసులు రద్దు
- పలు ప్రాంతాల్లో విపత్తు స్థాయి మంచు పేరుకుపోయే ప్రమాదం

# గత ఐదేళ్ల రాక్షస పాలనలో రాష్ట్రం అతలాకుతలం



- క్రెడిట్ చోరీ అనేవారికి ఏం క్రెడిట్ ఉంది?
- నగరిలో సీఎం చంద్రబాబు
- నరకాసురుడి లాంటి వ్యక్తి మళ్లీ వస్తే రాష్ట్రం నాశనమవుతుందన్న చంద్రబాబు
- ల్యాండ్ టైట్లింగ్ లాంటి దుర్మార్గపు చట్టాన్ని రద్దు చేశామని వెల్లడి
- ప్రజల భూములకు రాజముద్రతో భద్రత కల్పించామన్న ముఖ్యమంత్రి
- గత ఐదేళ్ల రాక్షస పాలనలో రాష్ట్రాన్ని అతలాకుతలం చేశారని విమర్శ
- టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో ప్రజలు అఖండ విజయాన్ని కట్టబెట్టారు

**నగరి**

గత ఐదేళ్ల రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి లభించిందని, ఈ కాలంలో రాష్ట్రం అన్ని విధాలుగా అతలాకుతలమైందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ కూడా లేకుండా చేసిన గత ప్రభుత్వానికి ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. నగరిలో జరిగిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో ప్రజలు అఖండ విజయాన్ని కట్టబెట్టారని గుర్తు చేశారు. "గత ఐదేళ్లలో రాక్షస పాలన వల్ల రాష్ట్రం అతలాకుతలమైంది. - మిగతా3లో



## అమరావతిలో జ్యోతిరావు పూలే స్మృతి వనం

**ఏప్రిల్ 11న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన**

**అన్ని జిల్లా కేంద్రాల్లోనూ బీసీ భవన్ల ఏర్పాటు**

**పలు బీసీ సంఘాల ప్రతినిధులతో భేటీలో మంత్రి సవిత వెల్లడి**

**అమరావతి**

అమరావతిలో మహాత్మా జ్యోతిరావు పూలే స్మృతి వనం నిర్మించనున్నట్లు బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. వచ్చే ఏప్రిల్ 11వ జ్యోతిరావు పూలే 200ల జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా పూలే స్మృతి వనం నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పలు బీసీ సంఘాల నేతలతో విజయవాడలోని గొల్లపూడి బీసీ - మిగతా3లో

## జపాన్‌లోనూ మన యూపీఐ సేవలు

- భారత పర్యాటకులకు శుభవార్త!
- జపాన్‌లోనూ త్వరలో యూపీఐ చెల్లింపుల సేవలు
- పెరుగుతున్న భారత పర్యాటకుల కోసం కీలక నిర్ణయం
- ఎన్‌పీసీఐతో కలిసి ఎన్‌టీటీ డేటా ట్రయల్స్ నిర్వహణ
- 2026 ఆర్థిక సంవత్సరం నుంచి సేవలు ప్రారంభించే యోచన

# దురుద్దేశంతో విషప్రచారం




- పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు నడపడం అందరికీ ఆమోదయోగ్యం: మంత్రి సత్యకుమార్
- మంగళగిరి ఎయిమ్స్ 8వ వార్షికోత్సవంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్
- కొందరు దురుద్దేశంతో పీపీపీ విధానంపై విషప్రచారం చేస్తున్నారన్న మంత్రి

**అమరావతి**


జమ్మూ, బిహార్ తరహాలో రాష్ట్రానికి మరో ఎయిమ్స్ కావాలని కేంద్రాన్ని కోరగా, ఆ రాష్ట్రాలతో పోల్చుకుంటే ఏపీ అభివృద్ధిలో ముందంజలో ఉందని దానికి బదులు మరో మంచి పథకం వర్తింప చేస్తామని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా హామీ ఇచ్చారని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ చెప్పారు. గుంటూరు జిల్లా మంగళగిరి ఎయిమ్స్ 8వ వార్షికోత్సవంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ - మిగతా3లో

## భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోంది




- ప్రధాని నరేంద్ర మోదీ
- ప్రపంచంలో అత్యధిక యువత మన దేశంలోనే ఉందన్న ప్రధానమంత్రి
- యువతకు అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ఉద్దేశమన్న మోదీ
- వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాల ద్వారా విదేశాల్లోని భారత యువతకు అవకాశాలు లభిస్తాయని వెల్లడి

## అమ్మాయిలంటే పవర్, బాధ్యత కాదు



- హోంమంత్రి అమిత్‌షా
- దేశ నిర్మాణంలో బలమైన శక్తి..
- మహిళలు భారతదేశ ప్రగతికి ముందుండి నడిపిస్తున్నారు
- మోదీ ప్రభుత్వ మహిళా నేతృత్వ అభివృద్ధి మంత్రం నారీ శక్తిని ప్రగతిలో అగ్రస్థానంలో నిలబెట్టింది
- ఆధునిక సమాజంలో ఇప్పటికీ బాలికలకు సమ ప్రాధాన్యత లభించంలేదు.



- అమరావతి కేవలం నిర్మాణం కాదని, అదొక నమ్మకమని చెప్పిన లోకేశ్
- అమరావతిపై గ్రౌండ్ రిపోర్ట్ ప్రసారం చేసిన సీఎన్ఎన్‌కు ప్రశంసలు
- అన్ని కోణాలను చూపించారంటూ జర్నలిస్ట్ రోహిణి స్వామికి అభినందనలు
- రైతుల కష్టాలు, గృహ సముదాయాలను కథనంలో చూపించారని వెల్లడి
- ఏపీ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అమరావతి ప్రతిరూపమని వ్యాఖ్య

# అమరావతి ఒక నమ్మకం

## సీఎన్ఎన్-న్యూస్18 కథనంపై మంత్రి లోకేశ్ స్పందన

**అమరావతి**

రాష్ట్ర రాజధాని అమరావతి కేవలం ఓ నిర్మాణ గాథ కాదని, అదొక నమ్మకమని ఏపీ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. అమరావతిపై ప్రముఖ జాతీయ మీడియా సంస్థ సీఎన్ఎన్-న్యూస్18 ప్రసారం చేసిన ప్రత్యేక కథనాన్ని ఆయన ప్రశంసించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్ట్ చేశారు. కృష్ణా నది ఒడ్డున సుస్థిరమైన, ప్రజాకేంద్రీకృత, పచ్చని, ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దాలనేది తమ దార్శనికత అని లోకేశ్ పేర్కొన్నారు. అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు, అలాగే - మిగతా3లో

# పాదయాత్ర 2.0 పైనే ఆశలు


**కడప :** ఏపీలో ఎన్నికలకు ఇంకా మూడున్నరేళ్ల టైమ్ ఉంది. కానీ రాబోయే ఎన్నికలపై ఇప్పటి నుంచే చర్చ జరుగుతోంది. కూటమి లాంగ్ లీవ్ అని చంద్రబాబు, పవన్ అంటున్నారు. ఆ ముగ్గురిది ఫెవికోల్ బంధమని వైసీపీ కూడా చెప్తోంది. ఫ్యాన్ పార్టీ మాత్రం అధినేత మీదే భరోసా పెట్టి ముందుకెళ్తోంది. జగన్ పాదయాత్ర చేస్తారు..తిరిగి అధికారంలోకి వస్తామంటూ ధీమాగా ఉన్నారు వైసీపీ లీడర్లు. ఈ సారి జగన్ చేయబోయే పాదయాత్ర నెక్స్ట్ లెవల్‌లో ఉంటుందని అంటున్నారు. ఏపీ మొత్తాన్ని కవర్ చేసేలా..2019కి ముందు చేపట్టిన పాదయాత్రకు మించి రూట్ మ్యాప్ రెడీ చేస్తున్నామని చెప్పుకొస్తున్నారు. జగన్ కూడా ఎన్నికలకు ఏడాదిన్నర ముందు పాదయాత్ర చేస్తానని..ఎన్నికల వరకు జనంలోని ఉంటానని ప్రకటించేశారు.ఎలక్షన్స్‌కు ముందు చేయబోయే పాదయాత్రపై జగన్ ఇప్పుడెందుకు ప్రకటన చేసినట్లు అన్న చర్చ జరుగుతోంది. మళ్లీ వైసీపీనే పవర్‌లోకి వస్తుందని..క్యాడర్, లీడర్లకు ధైర్యం నూరిపోస్తున్న అధినేత.. కావాలనే పాదయాత్రపై హింట్ ఇచ్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. సేమ్‌టైమ్ అటు క్రెడిట్ వార్‌లోనూ ఓ అడుగు ముందుండే ప్రయత్నం చేస్తున్నారు జగన్. విశాఖ గూగుల్ డేటా సెంటర్ నుంచి లేటెస్ట్‌గా భూసర్వే దాకా అంతా తానే చేశానని..కానీ సీఎం చంద్రబాబు క్రెడిట్ చోరీ చేస్తున్నారంటూ చెప్పుకుంటూ వస్తున్నారు. పాదయాత్రలకు తెలుగు స్టేట్స్ పెట్టింది పేరు. పాదయాత్రలు చేసి ఎంతో మంది అధికారంలోకి వచ్చారు. 2003లో అప్పటి ఉమ్మడి ఏపీ పీసీసీ ప్రెసిడెంట్ హోదాలో వైఎస్సార్ భారీ పాదయాత్ర చేసి..2004లో ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారు. ఇదిలా ఉంటే పాదయాత్ర సెంటిమెంట్ తెలుగు నాట పవర్ ఫుల్ అని.. ఆ తర్వాత పాదయాత్ర చేసిన నాయకులు నిరూపించారు. 2013 అక్టోబర్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు పాదయాత్ర చేసి..2014లో ఏపీలో సీఎం అయ్యారు. ఇక 2017లో నాటి ఏపీ విపక్ష నేత వైఎస్ జగన్ ఏకంగా 3500 కిలోమీటర్లపైన పాదయాత్ర చేపట్టి 2019 ఎన్నికల్లో బంపర్ విక్టరీ కొట్టి సీఎం అయ్యారు.2023 జనవరిలో యువ నేత లోకేష్ పాదయాత్ర చేపట్టి..కూటమి బంపర్ విక్టరీకి తనవంతు తోడ్పాటు అందించారు. ఇలా రెండు దశాబ్దాలకు పైగా ఏపీ పాలిటిక్స్‌లో పాపులర్ అయిన పాదయాత్రలతో నేతలు కాళ్లు అరిగేలా పవర్‌లోకి వచ్చారు.



ఇప్పుడు మళ్లీ జగన్ వంతు వచ్చింది. లేటెస్ట్‌గా నేతల సమావేశంలో మాట్లాడుతూ మరో ఏడాదిన్నరలో పాదయాత్ర చేపడతానని ప్రకటించారు.పాదయాత్ర 2.0 జగన్‌ను తిరిగి పవర్‌లోకి తెస్తుందా లేదా అన్నదే అతిపెద్ద చర్చ. తెలుగు రాజకీయాల్లో ఒకసారి పాదయాత్ర చేసిన వారు మరోసారి పాదయాత్ర చేపట్టలేదు. రెండోసారి పాదయాత్ర అనేది జగన్‌తోనే మొదలయ్యే అవకాశం ఉంది. వైఎస్సార్ కానీ చంద్రబాబు కానీ ఒకేసారి పాదయాత్ర చేశారు. లోకేష్ కూడా ఆ లోటు తీర్చుకున్నారు. అయితే మొదటిసారి పాదయాత్ర చేస్తే ఆ క్రేజ్, హైప్ ఒక లెవెల్‌లో ఉంటుంది. రాజకీయాల్లోకి కొత్తగా వచ్చిన వారు..అప్పటివరకు అధికారం చేపట్టకుండా ప్రతిపక్షంలో ఉన్నవారు పాదయాత్ర చేస్తే ఆ మ్యాజిక్కే వేరేగా ఉంటుంది.జగన్ విషయానికి వస్తే ఐదేళ్ల పాటు సీఎంగా పనిచేశారు. ఆయన పాలన ఏమిటో ప్రజలు చూశారు. వైసీపీ హయాంలో తీసుకున్న పలు నిర్ణయాలే 2024లో జగన్ ఓటమికి కారణమయ్యాయన్న టాక్ ఉంది. మరి ఈసారి ప్రజల్లోకి వెళ్లి జనాలకు జగన్ ఏం చెప్తారు? జనాలను ఎలా అట్రాక్ట్ చేయబోతున్నారు? వైసీపీ హయాంలో తీసుకున్న నిర్ణయాలపై ప్రజలు ప్రశ్నిస్తే జగన్ ఎలా రియాక్ట్ అవుతారు? అనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది. గతానికి మించి కొత్త హామీలు ఇవ్వాలి. స్పీచ్ దగ్గర నుంచి బాడీ లాంగ్వేజ్ దాకా అన్నీ మార్చేయాలి. తీరా ఎన్ని చేసినా ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై అనుకున్న స్థాయిలో వ్యతిరేకత రాకపోతే మాత్రం జగన్ అంచనాలు తలకిందులు అయ్యే ప్రమాదం ఉంది. ఇలాంటి సవాళ్ల నేపథ్యంలో జగన్ పాదయాత్ర విజయతీరా లకు చేరుస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది.ఒకవేళ జగన్ పాదయాత్ర చేస్తే పొలిటికల్ సినారియో ఎలా ఉంటుందనేది బిగ్ డిబేట్‌గా ఉంది. 2019 ఎన్నికల్లో ఎజెండాగా ఆయన చేసిన పాదయాత్రకు అప్పట్లో ప్రజల మద్దతు బాగే లభించింది. ఇప్పుడు కూడా అలాగే ప్రజల్లోకి వెళ్లి పబ్లిక్ పల్స్ తెలుసుకోవాలనే ఉద్దేశంతో జగన్ ఉండొచ్చు. కానీ జగన్ 2019 ఎన్నికలకు ముందు జగన్ పాదయాత్ర చేసినప్పుడు ఉన్న పరిస్థితులు వేరు. ఇప్పుడున్న పొలిటికల్ సిచ్యువేషన్స్ ఇంకా వేరు. 2014లో జగన్ ఓడిపోయాకనే సింపతీ 2019 ఎన్నికల్లో ఆయనకు కలిసి వచ్చింది.పవర్‌లోకి వస్తే నవరత్నాలు ఇస్తామని చెప్పి..రాజన్న రాజ్యం తీసుకొస్తామన్న నమ్మకం కలిగించడంలో అప్పుడు సక్సెస్ అయ్యారు. పైగా ఆ నాటి ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ సెపరేట్‌గా పోటీ చేశాయి. ఓట్లు చీలిపోయి జగన్‌కు కలిసి వచ్చింది. 2024లో కూడా జగన్ ఆ మూడు పార్టీలు కలవకూడదని కోరుకున్నారు. కానీ ఏదైతే జరగొద్దని జగన్ అనుకున్నారో అదే జరిగింది. కూటమిగా ఏర్పడి పోటీ చేసి పవర్‌లోకి వచ్చాయి ఆ మూడు పార్టీలు.రాబోయే ఎన్నికల్లో కూడా ఆ ముగ్గురు కలిసే పోటీ చేస్తామంటున్నారు. ఆ మూడు పార్టీల మాటలు, చేతలు కూడా అదే డైరెక్షన్‌లోనే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో..2018లో జగన్ చేసిన పాదయాత్రతో పోలిస్తే.. రాబోయే రోజుల్లో చేయబోయే పాదయాత్ర ఎంతవరకు సక్సెస్ అవుతుందనేదే డిస్కషన్ పాయింట్. జగన్ పాదయాత్ర చేస్తే చంద్రబాబు సర్కార్‌పై దుమ్మెత్తిపోయడం తప్ప కొత్తగా చెప్పేదేం లేదంటున్నారు టీడీపీ నేతలు. ఇప్పటికే ప్రజలు వైసీపీ పాలనను చూశారని..జగన్ కొత్తగా చెప్పేదేమీ లేదని..ప్రజలు ఆయనను నమ్మే పరిస్థితి కూడా లేదంటున్నారు. ఏది ఏమైనా ఫస్ట్ టైమ్ జగన్ వేసిన బాణం గురి తగిలింది. రెండోసారి కూడా తగిలితే రికార్డు బ్రేక్ అవుతుంది. మరి జగన్ పాదయాత్ర 2.0 ఎంత వరకు సక్సెస్ అవుతుందో చూడాలంటే వేచి చూడాల్సిందే.

# అమరావతికి చట్టబద్ధత దిశగా అడుగులు

**విజయవాడ :** ఇకపై ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకునే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్న భావన రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. అధికారికంగా రాజధానికి చట్టబద్ధత కల్పించే ప్రక్రియ తుదిదశకు చేరుతోందని సమాచారం. ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉందని చెబుతున్నారు. దీంతో అమరావతి రాజధాని అంశంపై కౌంట్‌డౌన్ మొదలైనట్లే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అమరావతి కి చట్టబద్ధత కల్పించే ప్రక్రియ ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. సంబంధిత బిల్లు పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు కేంద్ర మంత్రిత్వశాఖ కసరత్తు చేస్తోంది. ముసాయిదా క్యాబినెట్ నోట్సు కేంద్ర గృహ నిర్మాణ పట్టణాభివృద్ధి, న్యాయ వ్యవ శాఖలతో పాటు, నీతి ఆయోగ్‌కు పంపి, అభిప్రాయం కోరింది. న్యాయ శాఖ ఇప్పటికే అభిప్రాయం తెలియజేసిందని సమాచారం. ముసాయిదా నోట్కు త్వరగా అభిప్రాయం తెలియజేయాలని మిగతా శాఖలకూ మంత్రిత్వశాఖ సూచించినట్లు తెలిసింది. కేంద్రమంత్రి వర్గం ఆమోదం తర్వాత, న్యాయశాఖ బిల్లు సిద్ధం చేస్తుంది. మళ్లీ దాన్ని క్యాబినెట్ ఆమోదించాక, పార్లమెంటులో ప్రవేశపెడతారు ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలంటే ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం లో సవరణలు చేయాల్సి ఉంటుంది. 2014 జూన్ 2 నుంచి పదేళ్ల పాటు హైదరాబాద్ ను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా పేర్కొన్నారు. ఆ గడువు 2024 జూన్ 2తో ముగిసినా, ఇప్పటివరకు ఏపీకి రాజధాని అధికారికంగా ప్రకటించలేదు. దీంతో ఇప్పుడు కేంద్రం ముందుకు స్పష్టమైన ప్రతిపాదన వెళ్లింది.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అమరావతిని రాజధానిగా గుర్తించాలంటూ కేంద్రానికి ప్రతిపాదనలు పంపించింది. రాజధాని ఎంపికకు అనుసరించిన విధాన ప్రక్రియతో పాటు, అక్కడ జరుగుతున్న నిర్మాణాలు, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలను కూడా ఒక సమగ్ర నివేదిక రూపంలో వివరించింది. అమరావతిని అధికారిక రాజధానిగా ఖరారు చేయాలని కేంద్రాన్ని స్పష్టంగా కోరింది. దీనిపై కేంద్ర హోంశాఖ పూర్తి స్థాయిలో కసరత్తు ప్రారంభించిందని తెలుస్తోంది.ఈ అంశంపై కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, న్యాయ శాఖ, వ్యవసాయ శాఖతో పాటు నీతి ఆయోగ్ అభిప్రాయాలను కూడా హోంశాఖ సేకరిస్తోందని సమాచారం. ఆయా శాఖల అభిప్రాయాలు వచ్చిన తర్వాత కేంద్ర హోంశాఖ తన తుది ప్రతిపాదనలను కేంద్ర కేబినెట్ ముందు ఉంచనుంది. అక్కడ ఆమోదం లభిస్తే పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టే ప్రక్రియ మొదలవుతుంది.ముందుగా లోక్ సభ లో ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్ట సవరణ బిల్లు ప్రవేశపెడతారు. అక్కడ ఆమోదం పొందిన తర్వాత రాజ్యసభ కు పంపిస్తారు. రెండు సభల్లో ఆమోదం లభించిన అనంతరం రాష్ట్రపతి సంతకం చేస్తే చట్టబద్ధత పూర్తవుతుంది. ఆ తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదల అవుతుంది. ఆ క్షణం నుంచే అమరావతి ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగా అధికారిక హోదా పొందుతుంది.రాజధాని ఎప్పటి నుంచి వర్తింపచేయాలి అన్న అంశంపైనా గతంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 2024 జూన్ 2 నుంచే అమరావతిని ఏపీ రాజధానిగా పరిగణించాలని స్పష్టంగా సూచించినట్లు తెలుస్తోంది. ఈ మొత్తం ప్రక్రియ బడ్జెట్ సమావేశాల్లోనే పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తుండటంతో, అమరావతి దశ తిరిగినట్లే అన్న భావన ప్రజల్లో పెరుగుతోంది. ఇప్పుడు అధికారిక ముద్ర పడితే, అమరావతి పేరు దేశవ్యాప్తంగా మరోసారి బలంగా వినిపించనుంది.



# స్టీల్ ప్లాంట్ ఫ్యూచర్‌పై మేఘాలు

**విశాఖపట్టణం :** విశాఖపట్నంలో ఉన్న ఉక్కు కర్మాగారం భవిష్యత్తుపై మరోసారి అనిశ్చిత మేఘాలు కమ్ముకున్నాయి. కర్మాగారం ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్న సమయంలో యాజమాన్యం మూడోసారి స్వచ్ఛంద పదవీ విరమణ పథకాన్ని ప్రకటించడం కార్మికుల్లో భయాందోళనలను పెంచింది. గతంలో రెండు విడతలుగా అమలు చేసిన ఈ పథకం వల్ల అనుభవం ఉన్న అనేక మంది ఉద్యోగులు సంస్థను వీడాల్సి వచ్చింది. ఇప్పుడు మరో విడతలో వందల సంఖ్యలో ఉద్యోగులను తగ్గించాలన్న యోచనతో ముందుకు రావడం కార్మిక వర్గాల్లో ఆగ్రహానికి కారణమవుతోంది.ఈ ఉక్కు కర్మాగారాన్ని నిర్వహిస్తున్న రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ శాశ్వత ఉద్యోగుల సంఖ్యను క్రమంగా తగ్గిస్తూ వ్యయాన్ని నియంత్రించాలనే దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. అయితే ఇది కేవలం ఖర్చు తగ్గింపు చర్య కాదని, క్రమంగా ప్రైవేటీకరణకు దారితీసే వ్యూహమనే అనుమానాలు బలపడుతున్నాయి. ఉద్యోగ భద్రతపై నమ్మకం కోల్పోతున్న కార్మికులు తప్పనిసరి పరిస్థితుల్లో ఈ పథకాన్ని అంగీకరిస్తున్నారని కార్మిక సంఘాలు చెబుతున్నాయి.కేంద్ర ప్రభుత్వం ఉక్కు కర్మాగారాన్ని ఆదుకోవడానికి భారీ పునరుజ్జీవ ప్యాకేజీ ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆ ప్రభావం పెద్దగా కనిపించడం లేదు. ముడి సరుకు కొరత, నిధుల లేమి కారణంగా ఉత్పత్తి స్థాయి తగ్గిపోయింది. దీనివల్ల ఉద్యోగులకు వేతనాలు సకాలంలో అందకపోవడం, పండుగల సమయంలో కూడా ప్రోత్సాహకాలు లేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. భవిష్యత్తుపై నమ్మకం లేక యువ అధికారులు కూడా సంస్థను విడిచిపెట్టాలని భావించడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.ఇటీవల సంస్థలోని అనేక విభాగాలను ప్రైవేట సంస్థలకు అప్పగించేందుకు టెండర్లు పిలిచినట్లు వార్తలు రావడం కలకలం రేపింది. కీలక విభాగాలు కూడా ఈ జాబితాలో ఉండటంతో భద్రత, నిర్వహణపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు ప్రైవేటీకరణ లేదని హామీలు ఇస్తూనే మరోవైపు ఇలాంటి చర్యలు తీసుకోవడం గందరగోళానికి దారి తీస్తోంది. కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపుతో కొన్ని విభాగాల్లో ప్రమాదాలు పెరిగాయని విమర్శలు వినిపిస్తున్నాయి.తెలుగు ప్రజల ఆత్మగౌరవంతో ముడిపడి ఉన్న విశాఖ ఉక్కు ను కాపాడాలనే డిమాండ్ మరింత బలపడుతోంది. కొందరు నిపుణులు సెయిల్‌లో విలీనం చేయడం ద్వారా సంస్థను నిలబెట్టవచ్చని సూచిస్తున్నా, ఇప్పటివరకు స్పష్టమైన నిర్ణయం రాలేదు. అనుభవజ్ఞులైన ఉద్యోగులను వదులుకోవడం వల్ల దీర్ఘకాలంలో ఉత్పత్తి, నాణ్యతపై ప్రతికూల ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేస్తేనే ఈ కర్మాగారం భవిష్యత్తు భద్రమవుతుందన్న అభిప్రాయం విస్తృతంగా వ్యక్తమవుతోంది.

## పేదల గుండె చప్పుడు

**పరిటాల రవన్న..పాలబండ్ల సురేంద్ర.**

ఆయన ఆశయ సాధనే మా ఊపిరి.

పాలవెంకటాపురంలో ఘనంగా పరిటాల రవీంద్ర వర్ధంతి.

అస్తమయం లేని సూరీడు మన పరిటాల రవన్న.

**కళ్యాణదుర్గం : జనవరి 24,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.** బ్రహ్మసముద్రం మండలం పాలవెంకటాపురం గ్రామంలో మాజీ మంత్రి స్వర్గీయ పరిటాల రవీంద్ర గారి వర్ధంతి వేడుకలు గ్రామ కమిటీ అధ్యక్షులు జనార్దన్ అధ్యర్యంలో శనివారం అత్యంత ఘనంగా జరిగాయి.మరణం లేని మహనీయుడా అస్తమయం లేని సూరీడా,మీరు భౌతికంగా మాకు దూరమై ఏళ్లు గడుస్తున్నా,మీ పేరు ఈ పేదల గుండెల్లో చిరస్థాయిగా సుస్థిరం.అన్యాయంపై గర్జించే సింహమై,ఆపదలో ఆదుకునే అన్నగా మీరు చూపిన బాటలోనే మా ప్రయాణం సాగుతుందని టీడీపీ మండల నాయకులు పాలబండ్ల సురేంద్ర ఉద్ఘాటించారు.ఈ సందర్భంగా పాలబండ్ల సురేంద్ర పార్టీ నాయకులతో కలిసి పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ వందనాలు అర్పించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాలబండ్ల సురేంద్ర మాట్లాడుతూ,కళ్యాణదుర్గం ఎమ్మెల్యే శ్రీ అమిలినేని సురేంద్ర బాబుగారి ఆదేశాల మేరకు నియోజకవర్గవ్యాప్తంగా రవన్న స్మరణలో ప్రతి కార్యకర్త భాగస్వామి అవుతున్నారని తెలిపారు.సామాన్యుడి కన్నీరు తుడిచినప్పుడే రవన్నకు నిజమైన నివాళి అని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి నాయకత్వంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ,ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.పరిటాల రవీంద్ర అనేది ఒక పేరు కాదు.అది ఒక ధైర్యం,ఒక నమ్మకం.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ.సుబ్బారెడ్డి,మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ ఎస్.గోపి,మాజీ ఆయకట్టు చైర్మన్ యు.గోవిందప్ప,జి. గోపాల్,జి.శివన్న,కే.తిమ్మారెడ్డి,కే.నాగరాజు,బి.హనుమంత రెడ్డి,ఎస్.హనుమంత రెడ్డి,టీ.ప్రకాష్,ఏ.వీరారెడ్డి,వి.మారుతి,కే.రుద్రప్ప,ఏ.కృష్ణ.నాగన్న,బి.నారాయణ,యు.నాగన్న,వి.గఫూర్,వి.గురప్ప,హెచ్.శ్రీరాములు,హెచ్.కొల్లప్ప,హెచ్.శివ,బి.ఎర్రిస్వామి,బి.అంజి,హెచ్.రామకృష్ణ,హెచ్.గురదయ్య,హెచ్.గంగన్న,గొల్ల గోపాల్,గొల్ల బాలకృష్ణ,వి.అంజి తదితర టీడీపీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు మరియు వందలాది మంది అభిమానులు పాల్గొని రవన్న స్మరణతో గ్రామాన్ని మార్మోగించారు.

## గత ఐదేళ్ల రాక్షస పాలనలో రాష్ట్రం అతలాకుతలం

-మొదటిపేజీ తరువాయి

ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ కూడా లేకుండా చేశారు. నన్ను అక్రమంగా అరెస్ట్ చేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్లాం. 94 శాతం స్ట్రైక్ రేటుతో విజయం సాధించాం. గత పాలనలో అమరావతిపై మూడు ముక్కలాట ఆడారు. శ్మశానం, ఎడారి అన్నారు. ఇప్పుడు ప్రెస్ మీట్లు పెట్టి క్రెడిట్ చోరీ చేశామని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. క్రెడిట్ చోరీ అనేవారికి ఏం క్రెడిట్ ఉందని మాట్లాడుతున్నారు? రాజధానిపైనా విషం చిమ్ముతున్నారు. నాపై నమ్మకంతో 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాల భూమి రాజధాని కోసం ఇచ్చారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అమరావతి ఆగదు. ఆనాడు సైబరాబాద్ నగరాన్ని నిర్మించాను. నేడు అమరావతి నగరాన్ని నిర్మించే అవకాశం ప్రజలు ఇచ్చారు. ప్రపంచం మెచ్చే రాజధానిగా అమరావతిని తయారుచేస్తాం. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. పేదల సేవలో, తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం 2, అన్నదాత సుఖీభవ వంటి ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నాం. 18 నెలల్లో రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చాం. దేశంలో 25 శాతం పెట్టుబడులు మన రాష్ట్రానికి రావడం ఎన్డీఏ ప్రభుత్వ సమర్థ పాలనకు నిదర్శనం" అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజలకు భూమి అంటే సెంటిమెంట్ అని, అలాంటి భూమికి గత ప్రభుత్వంలో భద్రత లేకుండా చేశారని ముఖ్యమంత్రి ఆరోపించారు. "ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అనే దుర్మార్గపు చట్టంతో, 22ఏ అక్రమాలతో ప్రజల జీవితాలతో వికృత క్రీడ ఆడారు. సర్వే రాళ్లు, పాస్ పుస్తకాలపై ఫొటోలు వేసుకోవడం కోసం రూ. 700 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు" అని ఆయన గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల భూ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టిందని తెలిపారు. "మేం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. ప్రజల ఆస్తులకు పూర్తి భద్రత కల్పించాం. రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు అందించి, మీ భూమికి మేం గ్యారెంటీ అని భరోసా ఇచ్చాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా సర్వనాశనం చేసి రాయలసీమను రాళ్ల సీమగా మార్చారని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాకే రాష్ట్రంలో తిరిగి అభివృద్ధి, సంక్షేమ పాలన మొదలైందని, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ఆయన వివరించారు.

## దురుద్దేశంతో విషప్రచారం:

-మొదటిపేజీ తరువాయి

మంత్రి సత్య కుమార్ పాల్గొన్నారు. 2020 బ్యాచ్ టాపర్స్‌గా నిలిచిన ముగ్గురు విద్యార్థులకు మంత్రి మెడల్స్ ప్రదానం చేశారు. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత ప్రతి రాష్ట్రానికి ఒక ఎయిమ్స్ కేటాయించారని మంత్రి సత్యకుమార్ చెప్పారు. పీపీపీ విధానంలో వైద్య కళాశాలలు నడపడం అందరికీ ఆమోదయోగ్యంగా ఉందని మంత్రి సత్యకుమార్ అన్నారు. కొందరు కావాలనే దురుద్దేశంతోనే దీనిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. పీపీపీ విధానం వల్ల వైద్యవిద్య అభ్యసించాలనుకునే పేద విద్యార్థులకు ఎలాంటి అవరోధాలు కలగడం లేదని మంత్రి స్పష్టం చేశారు. పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలలు నడపడం ద్వారా ఎన్నో ప్రయోజనాలున్నాయని మంత్రి అన్నారు. తప్పుడు ప్రచారాలు చేసేవాళ్లు ఇప్పటికైనా తమ వైఖరి మార్చుకోకపోతే వారే నష్టపోవాల్సి వస్తుందని మంత్రి హితవు పలికారు. ఎయిమ్స్‌కు మరో 10 ఎకరాల భూమి: తమ హయాంలో ఎయిమ్స్ ఆస్పత్రిలో కనీసం మంచి నీళ్ల సదుపాయం ఇవ్వలేని గత ప్రభుత్వ నాయకులు, అప్పుడు కోమాలో ఉండి ఇప్పుడు విష ప్రచారం చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసాన్ని కూటమి ప్రభుత్వ సరిచేస్తూ వస్తుందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే కనీస అవసరాలైన తాగునీటి సమస్యను తీర్చామని మంత్రి గుర్తు చేశారు. అత్యాధునిక ట్రామా కేర్ నిర్మాణానికి అవసరమైన మరో 10 ఎకరాల భూమిని ఎయిమ్స్‌కు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. తాను చూసిన అత్యంత మెరుగైన ఆస్పత్రుల్లో మంగళగిరి ఎయిమ్స్ ముందువరుసలో ఉంటుని ఆయన అన్నారు. ఇక్కడ వైద్య విద్యనభ్యసిస్తున్న మంచి అవకాశమని విద్యార్థులతో ఆయన అన్నారు. వైద్యులు అందరూ నిబద్ధతతో, క్రమశిక్షణతో రోగులను పరీక్షించాలని మంత్రి అన్నారు.

**రాష్ట్రానికే తలమానికం**

మంగళగిరి ఎయిమ్స్ 7 ఏళ్ల కిందట రాజధాని ప్రాంతంలో ఏర్పాటైన ఈ కేంద్ర సంస్థ రాష్ట్రానికే తలమానికంగా ఉంది. ఈ ఆసుపత్రికి వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది వస్తారు. ప్రతిష్ఠాత్మక కేంద్ర సంస్థ కావడం వల్ల ఏపీతో పాటు తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచీ రోజుకు దాదాపుగా 3,000 మంది రోగులు వస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు.

## అమరావతిలో జ్యోతిరావు పూలే స్మృతి వనం

-మొదటిపేజీ తరువాయి

భవన్ మంత్రి సవిత శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ..అన్ని జిల్లా కేంద్రాల్లోనూ బీసీ భవన్ లు నిర్మించనున్నామన్నారు. బీసీ స్టడీ సర్కిళ్లు లేనిచోట్ల నూతన స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల బాగు కోరుకునేదే కూటమి ప్రభుత్వమేనని, బీసీలు ఆత్మగౌరవంతో జీవించేలా సాగించేలా చట్టాలతో పాటు పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. 19 నెలల కూటమి పాలనలో బీసీల అభ్యున్నతికి అమలు చేసిన పథకాలతో పాటు త్వరలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి వివరించారు. ఏయే పథకాలు అమలు చేస్తే బీసీలకు మరింత ఆర్థిక దన్ను లభిస్తోందో సంఘాల వారీగా అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు తమ అభిప్రాయాలను మంత్రి సవిత దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, టీడీపీతోనే బీసీలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ గుర్తింపు లభించిందన్నారు. బడుగు, బలహీన వర్గాల

# సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ పోటీలకు ఆళ్లగడ్డ క్రీడాకారిణి ఎంపిక



**ఆళ్లగడ్డ జనవరి 24 ప్రజా జ్యోతి న్యూస్:** చెన్నైలో జనవరి 26 నుండి ఫిబ్రవరి 2 తేదీ వరకు కె ఎస్ రంగస్వామి కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ అన్నా యూనివర్సిటీలో జరిగేటువంటి సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఉమెన్స్ క్రికెట్ పోటీలకు ఆళ్లగడ్డ ఆర్ ఆర్ అకాడమీ చెందిన బి.సాయి నికిత రెడ్డి ఎంపిక కావడం ఎంతో గర్వించదగ్గ విషయం అని ఆర్ ఆర్ అకాడమీ నిర్వాహకులు ఎం శ్రీనివాస్ రెడ్డి ఎస్ వి ఎన్ హరిప్రసాద్ రెడ్డి ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రముఖులు సాయి నికిత రెడ్డికి అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో ఇంకా ఆట ను మెరుగుపరచుకొని ఉన్నత స్థాయిలో ఆడాలని కోరుకుంటూ శిక్షణ ఇచ్చినటువంటి కోచ్ డిపి సుబ్బరాయుడు ను ప్రత్యేకంగా అభినందించారు.

# శ్రీకృష్ణ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



**బద్వేల్ జనవరి 23 (ప్రజా జ్యోతి న్యూస్) :** అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్స్ పోటీలలో స్థానిక శ్రీకృష్ణ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు చిన్మయి రెడ్డి, ఆర్.నవీన్, జిల్లా జోనల్ స్థాయిలలో విజయం సాధించి నేడు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ సుజాత తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సుజాత మాట్లాడుతూ...తమ పాఠశాలలో అకాడమిక్ విద్యతోపాటు ప్రస్తుత పోటీ యుగానికి తగ్గట్లుగా విశ్వం ఎడ్యుటెక్ ద్వారా అబాకస్ నందు శిక్షణ ఇస్తూ విద్యార్థులలో గణిత వేగాన్ని పెంచడం, వారిలో విద్యా నైపుణ్యాలు అభివృద్ధి చేయడం తమ విద్యా సంస్థ ప్రధాన ధ్యేయమన్నారు. ఈ విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు.

# డి సి సి బి చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**బద్వేల్ జనవరి 23 (ప్రజా జ్యోతి న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి వర్యులు నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు బద్వేల్ పట్టణంలో డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక ఎన్జీవో కాలనీలోని తన కార్యాలయం నందు ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచి, యువగళం పాదయాత్రతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన లోకేష్ పోరాట పటిమ సాటిలేనిదని కొనియాడారు. ఆనాడు ఆయన సాగించిన అలుపెరగని పోరాటమే నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడటానికి బలమైన పునాది వేసిందని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం మంత్రిగా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను తీసుకువస్తూ, ఐటీ రంగంలో ఆంధ్రప్రదేశ్?ను అగ్రగామిగా నిలబెట్టేందుకు ఆయన చేస్తున్న కృషి అమోఘమని ఆయన పేర్కొన్నారు. అటు విద్యారంగంలో సంస్కరణలు, ఇటు యువతకు ఉపాధి కల్పనలో లోకేష్ విజన్ రాష్ట్ర ప్రగతికి దిక్సూచిగా నిలుస్తోందని ప్రశంసించారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా ఉన్నత పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న : టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి



**గోపవరం జనవరి 24 (ప్రజా జ్యోతి న్యూస్):** బద్వేల్ బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రితేష్ కుమార్ రెడ్డి, ఆర్డీవో చంద్రమోహన్. మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి నిర్వహించారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అనే ఉద్దేశంతో. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రం చేయడం జరిగింది. అలాగే నాలుగు రోడ్ల కూడలిలో నందు మానవహారం , పబ్లిక్ టాయిలెట్స్ పరిశుభ్రత లో భాగంగా పరిశీలించడం జరిగింది అలాగే, ఆర్డీవో కార్యాలయంలో ప్రజల సమస్యలు పలు అంశాలపై ఆర్డిఓ చంద్రమోహన్ గారితో చర్చించడం జరిగింది, ఆర్టీసీ డిఎం తో , సీఐ లింగప్ప గారితో ట్రాఫిక్ సమస్యలపై మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో, ఎక్సైజ్ సిఐ సీతారామరెడ్డిగారు, మున్సిపల్ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి గారు బద్వేల్ మండల పార్టీ అధ్యక్షులు టీవీఎస్ రవి గారు, బిగ్ బాస్, జహంగీర్, ఎస్ ఎం భాష , కెవి సుబ్బారావు, జగదీశ్వర్ రెడ్డి, సింగరయ్య, వంకెల శ్రీను మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొని పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి, ఆరోగ్యకరమైన పరిశుభ్రత కలిగిన బద్వేల్ నిర్మాణానికి సహకరించాలని బద్వేల్ పట్టణ ప్రజలకు మా వంతుగా అందరితో స్వచ్ఛ భారత్ లాగా పరిశుభ్రత బద్వేల్ ను తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరిలో ఆసక్తి కలిగిస్తామని ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరికి తెలియజేసి పరిశుభ్రత బాటలో నడిపిస్తామని నాలుగు రోడ్ల సెంటర్లో అందరూ కలిసి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐ. ఎస్సైలు పలువురు ప్రజలు పాల్గొన్నారు.

# ఎటపాకలో ఘనంగా 'వందేమాతరం' 150వ వార్షికోత్సవ వేడుకలు





## సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ 212వ బెటాలియన్ ఆధ్వర్యంలో దేశభక్తి కార్యక్రమం

**ఎటపాక,జనవరి 24, ప్రజాజ్యోతి:** భారత జాతీయ గేయం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఎటపాకలో దేశభక్తి వెల్లివిరిసింది. శనివారం స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఉన్నత ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ 212వ బెటాలియన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 212వ బెటాలియన్ కమాండెంట్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామదేవి, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ అధికారులతో కలిసి విద్యార్థులు 'వందేమాతరం' గేయాన్ని భక్తిశ్రద్ధలతో ఆలపించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మారుమోగింది. ఈ సందర్భంగా కమాండెంట్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య సంగ్రామంలో 'వందేమాతరం' గేయం ఒక గొప్ప ఆయుధంగా పనిచేసిందని అన్నారు. ఈ గేయం కేవలం పదాల సమాహారం మాత్రమే కాకుండా దేశభక్తికి, జాతీయవాదానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. దేశ పురోగతి కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేసేలా ఈ గేయం రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ఉన్నతాధికారులు డిప్యూటీ కమాండెంట్ అజయ్ ప్రతాప్ సింగ్, డిప్యూటీ కమాండెంట్ శర్మ, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్యామ్ కుమార్ నెటావత్, అసిస్టెంట్ కమాండెంట్ నిశాంత్ సూద్ పాల్గొన్నారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమం





**చాగలమర్రి ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 24 :** చాగలమర్రి మండలంలోని అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాల ఆవరణలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీమతి సుశీల ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల బాలికలకు సమాజంలో వారి హక్కుల గురించి, విద్య, ఆరోగ్యం మరియు సాధికారత కోసం కృషి చేయాలని అలాగే లింగ వివక్షతను సవాలు చేయడానికి భారత దేశం జనవరి 24 వ తేదీన జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటుంది అని తెలిపారు. పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ, 1966 న ఇందిరా గాంధీ భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన రోజు జనవరి 24 వ తేదీన భారత ప్రభుత్వ మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ 2008 లో మహిళా దినోత్సవాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బాలికలకు సమాన అవకాశాలు కల్పించడం, సామాజిక దురాచారాలనుండి రక్షించడం, దేశ నిర్మాణంలో వారి కీలక పాత్రను గుర్తించడం కోసం ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కొన్ని కార్యక్రమాలు "బేటీ బచావో బేటీ పడావో", "సుకన్య సమృద్ధి యోజన", "కౌమార బాలికల పథకం", "ఉడాన్" మరియు "కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు". సమ్మిళిత, న్యాయమైన మరియు ప్రగతిశీల భారత దేశానికి బాలికలకు సాధికారత కల్పించడం చాలా ముఖ్యమని ఈ రోజు గుర్తు చేస్తుంది అని వెల్లడించారు.
ఉజ్వల భవిష్యత్తు కోసం బాలికలను శక్తివంతం చేయాలని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఐసిడిఎస్ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శవ పేటిక తో వంకను దాటుతున్న దళితులు



**చాగలమర్రి జనవరి 24 ప్రజా జ్యోతి న్యూస్ :** చాగలమర్రి మండలం తోడెండ్ల పల్లె గ్రామశీ ఎస్ సి కాలనికి చెందిన చెట్టూరు శ్రీ రాముడు కుమార్తె మరియమ్మ (25) అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మరియమ్మ శవపేటికతో దళితులు వంకను దాటాడానికి చాలా అవస్థలు పడుతున్నారు. ఈ వంక ఇంచుమించు 16 అడుగుల లో నీరు ఎప్పటికీ ప్రవహిస్తూనే ఉంటుంది. కానీ స్మశాన స్థలం ఆక్రమణకు గురైన నాలుగు సంవత్సరముల నుండి పట్టించుకునే అధికారులు గాని, రాజకీయ నాయకులు ఎవరూ లేరు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు గానీ రాజకీయ నాయకులు గానీ తోడేండ్లపల్లి గ్రామం నందుస్మశాన స్థలాన్ని ఏర్పాటు చేసి వంకను దాటుటకు ఒక కల్వర్టు నిర్మించమని తోడేండ్లపల్లె గ్రామస్తులు కోరుతున్నారు.

# హలో యువత 'చలో విజయవాడ' నిరుద్యోగ రణభేరిని జయప్రదం చేయండి



## ఏఐవైఎఫ్ పిలుపు...

**బద్వేల్ జనవరి 24 (ప్రజా జ్యోతి న్యూస్) :** జనవరి 30న నిర్వహించనున్న "చలో విజయవాడ -- నిరుద్యోగ రణభేరి" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గుండాల సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. ఈరోజు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కడప సిపిఐ కార్యాలయం హోచ్ మెన్ భవన్ లో నిరుద్యోగ రణభేరి కి సంబంధించి గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గుండాల సంతోష్ కుమార్ మాట్లాడుతూ.....ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లక్షలాది నిరుద్యోగ యువత తీవ్ర నిరాశ, అసంతృప్తిలో కూరుకుపోయిందని పేర్కొంటూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిన చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని 'కూటమి' ప్రభుత్వం యువత భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడం, నిరుద్యోగ భృతి అమలు చేయకపోవడం, నోటిఫికేషన్ల విడుదలలో నిర్లక్ష్యం వహించడం వల్ల లక్షలాది మంది యువత ఏళ్ల తరబడి ఎదురుచూపుల్లోనే మగ్గిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులకు నిరసనగా నిరుద్యోగ యువత హక్కుల సాధన కోసం జనవరి 30న విజయవాడలో "నిరుద్యోగ రణభేరి -- చలో విజయవాడ" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని,ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ భృతి అమలు చేయాలిని, ప్రభుత్వ శాఖలలో ఖాళీ పోస్టులకు నోటిఫికేషన్లు విడుదల చేసి భర్తీ చేయాలని ఔట్?సోర్సింగ్ -- కాంట్రాక్ట్ విధానాలను రద్దు చేసి శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువత ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తూ, "కొలువులకై కొట్లాడుదాం -- రండి!" అని నినాదం చేస్తూ జనవరి 30న విజయవాడకు భారీగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైయఫ్ నాయకులు నాగరాజు, భరత్, మునిరత్నం, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం




**డోన్ ప్రజాజ్యోతి :** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా డోన్ రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద ఆర్డిఓ నరసింహులు ఆధ్వర్యంలో ఉద్యోగులతో ఓటర్ల దినోత్సవ సందర్భంగా శనివారం ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛందంగా ఎన్నికలు నిర్వహించే దానికి తమ వంతు కృషి చేస్తామని, భారతీయ ప్రజలందరూ కులం మతం భేదాలు లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 25న జరుపుకుంటారు. ఇది ఓటర్ల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ రోజున, నతన నమోదు చేసుకోవడం మరియు ప్రజా సౌమ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనడంపై అవగాహన కల్పిస్తారు. యువ ఓటర్లను ప్రోత్సహించడం, ఓటు హక్కు పై అవగాహన పెంచడం, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం. అర్హులైన ప్రతి పౌరుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని గుర్తుచేయడం. 2011 నుండి, ఎన్నికల కమిషన్ కొత్త ఓటర్లను గుర్తించి ప్రోత్సహించడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటుంది. 18 సంవత్సరాలు నిండిన యువతతో పాటు ప్రజలందరూ ఓటు వేసి మంచి ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవాలన్నారు.


# ఘనంగా కర్పూరి ఠాగూర్ 102వ జయంతి వేడుకలు



**బద్వేల్ జనవరి 24 (ప్రజా జ్యోతి న్యూస్) :** కర్పూరి ఠాగూర్ 102వ జన్మదినం పురస్కరించుకొని బద్వేల్ పట్టణంలో చేతివృత్తిదారుల నాయకులు పి శ్రీనివాసులు అధ్యక్షతన బద్వేల్ పట్టణ కార్యదర్శి జి నాగార్జున మాట్లాడుతూ కర్పూరీ ఠాకూర్ బీహార్ ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాలు పనిచేసిన భారతీయ రాజకీయవేత్త, మొదట 1970 డిసెంబరు నుండి 1971 జూన్ వరకు, ఆపై 1977 జూన్ నుండి 1979 ఏప్రిల్ వరకు అతను ఆ పదవిలో కొనసాగాడు.అతనికి కేంద్రప్రభుత్వం భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నను ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్రపతి భవన్? 2024 జనవరి 23న ఒక ప్రకటన విడుదల చేసింది జీవిత చరిత్ర కర్పూరీ ఠాకూర్ బీహార్?లోని సమస్తిపూర్ జిల్లా పితౌంజియా (ప్రస్తుతం కర్పూరి) గ్రామంలో గోకుల్ ఠాకూర్, రామ్?దులారి దేవి దంపతులకు జన్మించాడు. అతను మహాత్మా గాంధీ, సత్యనారాయణ సిన్హాచే ప్రభావితమయ్యాడు. అతను ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్?లో చేరి విద్యార్థి నాయకుడిగా, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నాడు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నందుకు, అతను 26 నెలల జైలు జీవితం గడిపాడు.భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత, తన గ్రామంలోని పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేశాడు. అతను 1952లో తాజ్?పూర్ నియోజకవర్గం నుండి సోషలిస్ట్ పార్టీ అభ్యర్థిగా బీహార్ విధానసభ సభ్యుడు అయ్యాడు. 1960లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సార్వత్రిక సమ్మె సందర్భంగా పి అండ్ టి ఉద్యోగులకు నాయకత్వం వహించినందుకు అరెస్టయ్యాడు. 1970లో, అతను టెల్కో కార్మికుల ఉద్యమాన్ని ప్రోత్సహించడానికి 28 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్షను చేపట్టాడు. హిందీ భాషపై తనకున్న విశ్వాసంతో బీహార్ విద్యా మంత్రిగామెట్రిక్యులేషన్ పాఠ్యాంశాలకు ఆంగ్లాన్ని తప్పనిసరి సబ్జెక్ట్?గా తొలగించాడు. అతను 1970లో బీహార్?లో మొదటి కాంగ్రెసేతర సోషలిస్ట్ ముఖ్యమంత్రి అయ్యాడు. దానికి ముందు బీహార్?లో మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా పనిచేసాడు. అతను బీహార్?లో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని కూడా అమలు చేశాడు. అతని హయాంలో, బీహార్?లోని వెనుకబడిన ప్రాంతాలలో అతని పేరు మీద అనేక పాఠశాలలు, కళాశాలలు స్థాపించబడ్డాయి.అతను సంయుక్త సోషలిస్ట్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేసాడు. లాలూ ప్రసాద్ యాదవ్, రామ్ విలాస్ పాశ్వాన్, దేవేంద్ర ప్రసాద్ యాదవ్, నితీష్ కుమార్ వంటి ప్రముఖ బీహారీ నాయకులకు అతను గురువుగా కీర్తిపొందాడు. 1984లో ప్రారంభించబడిన దళిత మజ్దూర్ కిసాన్ పార్టీలో కీలక సభ్యుడిగా ఉన్నాడు. రాజకీయం కర్పూరీ ఠాకూర్ 1952లో ఎమ్మెల్యేగా ఎన్నికతో ప్రారంభమైన రాజకీయ జీవితం (1977 పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైనప్పుడు, 1984 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన సమయం మినహా) 1988లో మరణించే వరకు శాసనసభ్యునిగా ఉన్నాడు. ఠాకూర్ 1967 మార్చి 5 నుంచి 1968 జనవరి 28 వరకు బీహార్ విద్యాశాఖ మంత్రిగా,1970 డిసెంబరులో సంయుక్త సోషలిస్టు పార్టీతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యాడు, కాని అతని ప్రభుత్వం ఆరు నెలల తరువాత పడిపోయింది. 1977 జూన్ లో తిరిగి పదవిని చేపట్టినా పూర్తి పదవీకాలాన్ని పూర్తిచేయలేక, దాదాపు రెండేళ్లలో అధికారాన్ని కోల్పోవడం జరిగింది. ఇందుకు ప్రధానకారణం అతను అమలు చేసిన రిజర్వేషన్ విధానం వల్ల జరిగిందని రాజకీయ పరిశీలకులు పేర్కొంటారు. కర్పూరీ ఠాకూర్ విధానపరమైన నిర్ణయాలు భిన్నంగా ఉన్నప్పటికీ, అతని సచ్ఛీలత (క్లీన్ ఇమేజ్), మచ్చలేని రాజకీయ నాయకుడిగా వ్యక్తిగతంగా గౌరవించబడ్డారు కర్పూరి ఠాకూర్ 64 సంవత్సరాల వయసులో 1988 ఫిబ్రవరి 17న గుండెపోటుతో మరణించాడు. ఈ కార్యక్రమంలో వృత్తిదారుల సంఘం గౌరవ అధ్యక్షులు కే శ్రీనివాసులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కామ్రేడ్ అన్వేష్ రజక వృత్తిదారుల సంఘం సి సుబ్బరాయుడు క్షోర వృత్తిదారుల సంఘం నాయకులు పి సుబ్బరాయుడు రామయ్య వడ్డెర వృత్తిదారుల సంఘం నాయకులు గంప సుబ్బరాయుడు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు గురుస్వామి బ్రహ్మయ్య జిల్లా విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ నాయకులు బి సి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# నెల్లిపాక వద్ద బయటపడ్డ పశువుల అక్రమ రవాణా గుట్టు!



**ట్రాక్టర్‌ను ఢీకొట్టిన డీసీఎం వాహనం**
**ప్రమాదంతో బయటపడిన అక్రమ దందా**
**40 పశువులు గుర్తింపు - గోశాలకు తరలింపు**
**కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన..**
**ఎటపాక ఎస్సై అప్పలరాజు**

**ఎటపాక,జనవరి 24,ప్రజాజ్యోతి:**పోలవరం జిల్లా చింతూరు సరిహద్దు ప్రాంతాల నుంచి యథేచ్ఛగా సాగుతున్న పశువుల అక్రమ రవాణా ఉదంతం శనివారం వెలుగులోకి వచ్చింది. పక్కా ప్రణాళికతో హైదరాబాద్?కు తరలిస్తున్న ఈ అక్రమ దందా, ఊహించని రీతిలో జరిగిన రోడ్డు ప్రమాదంతో బట్టబయలైంది.ఎటపాక మండలం నెల్లిపాక సమీపంలోని విజయవాడ--జగదల్‌పూర్ 30వ నంబర్ జాతీయ రహ దారిపై వేగంగా వెళ్తున్న ఒక డీసీఎం వాహనం, ముందుగా వెళ్తున్న ట్రాక్టర్?ను బలంగా ఢీకొట్టింది. ప్రమాదం కారణంగా వాహనం అక్కడే నిలిచిపోవడంతో స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.సమాచారం అందుకున్న ఎటపాక పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని తనిఖీలు చేపట్టారు. డీసీఎం వాహనాన్ని పరిశీలించగా, ఏమాత్రం గాలి కూడా ఆడని విధంగా ఒక దానిపై ఒకటి కుక్కి సుమారు 40కి పైగా పశువులను తరలిస్తున్నట్లు గుర్తించారు. చింతూరు ఏజెన్సీ ప్రాంతాల నుంచి ఈ పశువులను హైదరా బాద్‌కు అక్రమంగా తరలిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.పోలీసులు డీసీఎం వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ అక్రమ రవాణా వెనుక ఉన్న సూత్రధారులు ఎవరు? ఈ ముఠాకు ఎవరెవరితో సంబంధాలు ఉన్నాయి? అనే కోణంలో లోతుగా విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.మూగజీవాల పట్ల క్రూరంగా వ్యవహరిస్తూ అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎటపాక ఎస్సై జి.అప్పలరాజు హెచ్చరించారు.రక్షించబడిన పశువులను గోకవరంలోని గోశాలు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం




**బాలికల చదువు భావితరాలకు వెలుగు**



**కనిగిరి జనవరి 24 ప్రజాజ్యోతి :** జాతీయ బాలిక దినోత్సవం మరియు అంతర్జాతీయ విద్యా దినోత్సవం పరిష్కరించుకొని కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి బి రూపశ్రీ నేతృత్వంలో మండల న్యాయ సేవాధికార సంస్థ, మహిళా అభివృద్ధి సంక్షేమ శాఖ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ హసీనా అధ్యక్షతన బాలికలకు బాల్య వివాహ నివారణ, విద్యా పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ సమాజంలో బాలికల ఎదుర్కొంటున్న లింగ వివక్ష, చైల్డ్ మ్యారేజ్, విద్య, ఆరోగ్యం, మరియు పోషకాహార లోపం వంటి సమస్యలపై అవగాహన కలిగించారు.న్యాయవాది పాశం పిచ్చయ్య మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ చట్టం 2006, విద్య హక్కు చట్టపై అవగాహన కలిగించారు.ఐసిడిఎస్ సిడిపిఓ సరోజిని, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ 1098, మహిళ హెల్ప్ లైన్ 181, పోలీస్ హెల్ప్ లైన్ 100, వన్ నేషన్ వన్ నెంబర్ 112, న్యాయ సేవాధికార సంస్థ హెల్ప్ లైన్ నెంబర్15100 పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు పార్వతి, సుమతి, మల్లేశ్వరి,పాఠశాల ఉపాధ్యాయులు,గుడ్ హెల్ప్ ప్రతినిధులు న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థాన భూమి ఆక్రమణదారులపై కఠిన చర్యలు





**కనిగిరి జనవరి 24 ప్రజాజ్యోతి :** పామూరు-నెల్లూరు హైవేలో ఉన్న భుజంగేశ్వర స్వామి దేవ స్థానానికి చెందిన సర్వే నెం.439/5 లోని 1.97 ఎకరాల భూమిని తూర్పు కట్టకిందపల్లికి చెందిన నరసింహులు అనే వ్యక్తి అక్రమంగా పెన్సింగ్ వేసి ఆక్రమించుకోవడంపై అధికారులు స్పందిం చారు. ఈ విషయంపై శనివారం సాక్షి దినపత్రికలో వచ్చిన కథనానికి స్థానిక శాసనసభ్యులు, ప్రకాశం జిల్లా టి.డి.పి అధ్యక్షులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మరియు తహశీల్దార్ తీవ్రంగా స్పందించారు. దేవస్థాన భూమిని ఆక్రమించడమే కాకుండా, తన అక్రమ పెన్సింగ్?కు శాసనసభ్యుల ఫోటోను వాడుకుంటూ పేరు దుర్వినియోగం చేస్తున్న వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు. స్థానిక ఎస్.ఐ ని కలిసి ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన అధికారులు అక్రమ పెన్సింగ్?ను, అక్కడ పెట్టిన ఎమ్మెల్యే ఫోటోను తొలగించారు. గతంలో అధికారులు హద్దులు నిర్ణయించినా లెక్కచేయకుండా ఆక్రమణకు పాల్పడిన సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు చేపట్టనున్నారు.ఎవరైనా ప్రభుత్వ లేదా దేవస్థాన భూములను ఆక్రమించినా, ప్రజాప్రతినిధుల పేర్లను దుర్వినియోగం చేస్తూ ఇలాంటి అక్రమాలకు పాల్పడినా సహించేది లేదని, వారిపై కఠినమైన శాఖాపరమైన మరియు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆలయ కార్యనిర్వహణాధికారి హెచ్చరించారు. అదేవిధంగా స్థానిక యస్.ఐ కి ఇచ్చిన పిర్యాదు పై వెంటనే స్పందించి కానిస్టేబులను పంపించి పెన్సింగ్ తొలగించుటలో సహకరించారు.

# పాపం పసివాళ్ళు!.. ఆదుకోవాలని ప్రజాధర్బార్ లో వేడుకోలు!..



**వి.ఆర్.పురం,జనవరి24(ప్రజాజ్యో తి)**పేగుబంధం,కన్నప్రేమ,మమకారం ,ఉన్నా!నీరుపేద కుటుంబం,ముక్కుపచ్చలారని ఈ పసిపిల్లలను,ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడు కొంటున్నారు.వివరాల్లోకి వెళ్తే పోలవరంజిల్లా రంపచోడవరం నియోజకవర్గం, వరరామచంద్రాపురం,మండలం,రేఖపల్లి, పంచాయతీలోని గొల్లగూడెం గ్రామంలో మోడెం మహేష్,లక్ష్మీ, దంపతులు అబ్బాయి,అమ్మాయి,ఇద్దరూ వికలాంగులే,కూలి చేస్తే జీవనం లేకుంటే పస్తులే!ఎన్నిసార్లు ధరఖాస్తు చేసుకున్నా కనికరించే నాధుడే కరువయ్యారు.మాటలు రావు,కాళ్ళుఉన్నా చచ్చుపడి పోయాయి,చేతులు ఉన్నా పని చేసే పరిస్థితి లేదు.వికిడిలోపం,జ్వరం వచ్చినా,ఇతరత్రా ఏమైనా వచ్చినా చెప్పుకోలేని ఇబ్బందులు,ధర్భార్ లోనైనా ఆదుకుంటారో లేదోనని ఆవేదన చెందుతున్నారు.అధికారులు ప్రజాప్రతినిధులు,ఈనిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కన్నీటిపర్యవంతంతో వేడు కొంటున్నారు.

# బిజీ షెడ్యూల్లో కూడా తరగని ఆత్మాభిమానం!..

## జనసేనఅధ్యక్షులు ములకాల సాయికృష్ణ ఇంటికి!..శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి!..



**వి.ఆర్.పురం,జనవరి24(ప్రజాజ్యోతి)**మన రంపచోడవరం,నియోజకవర్గ శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి, సుడిగాలి పర్యటన, హడావిడి ప్రోగ్రామ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు,పుట్టినరోజు శ్రీరామగిరి కొండపై శ్రీసీతా రాముల ,ఆలయ ంలోని,గర్భ గుడిసన్నిధిలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు,పేరు మీద పూజా కార్యక్రమాలు,అర్చన కార్యక్రమం,మండల కేంద్రంలో ప్రజా ధర్భార్,మరో పక్క వికలాంగుల పరామర్శలు,ఇంత బీజీ షెడ్యూల్ కూడా అంతులేని అభిమానం,మన జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,కుటుంబ సభ్యులతో సరదాగాకాసే పు,అద్భుతమైన అనురాగం,అమితమైన ప్రేమ ఆ కుటుంబం పై శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి,చూపించే ప్రేమానురాగాల ముందు తన్మయత్వం చెందారు.కనీసం భోజనానికి కూడా సమయం లేని ఈ బిజీ షెడ్యూల్ లో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,రమ్య,దంపతులముద్దుల కూతురుతో మనశాసన సభ్యురాలు మిరి యాల శిరీషాదేవి, కొద్దిసేపు ముద్దాడారు.సమయం లేకున్నా అభిమానంఉంటే సమయం పెద్దసమస్య కాదని నిరూపించారు. ఈఅద్భుతమైన దృశ్యంమన వరరామచంద్రాపురంలో జరిగింది.జనసేనపార్టీఅధ్యక్షులు ములకాల సాయికృష్ణ,రమ్య,దంపతులతో ముద్దుల కూతురు సాయికృష్ణ తల్లిదండ్రులు శ్రీనివాస్, ఉషారాణి, సాయికృష్ణ అక్క శిరీషా,కుమారులు మొక్షిత్,జోషిత్,సాయికృష్ణ చెల్లెలు,మనీషా,సాయికృష్ణ అత్త లక్ష్మీ,తో కొద్దిసేపు మాట్లాడారు. అందరిలో కలిసిపోయేతత్వం,శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవికే,సాధ్యం,వారి బాగోగులుతెలుసుకున్నారు.ఆత్మవిశ్వాసంతో పలకరించారు.

# విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్న విద్యారంగ సమస్యలు పట్టవా నారా లోకేష్

## : ఏఐఎస్ఎఫ్




**గోపవరం జనవరి 24 (ప్రజా జ్యోతి న్యూస్):** బద్వేల్ శనివారం ఏఐఎస?ఫ్ పట్టణ కార్యాలయంలో ఏఐఎస?ఫ్ జిల్లా అధ్యక్షులు బత్తల శివ తేజ మాట్లాడుతూ విద్యార్థులకు అనేక హామీలు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించినప్పటికి అవి అమలు పరచడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. విద్యను పేద విద్యార్థులకు అందని ద్రాక్ష లాగా విద్యను ప్రైవేట్ కార్పొరేట్ యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం కట్టపెడుతుందని మండిపడ్డారు. మెడికల్ కళాశాల పిపిపి విధానాన్ని తీసుకువచ్చి పేద మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందని ద్రాక్షల చేస్తుందని పేర్కొన్నారు.జీవో నెంబర్ 77 రద్దు చేయక పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయక పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమై సర్టిఫికెట్లు లేక జొమాటో స్వీగి రాపిడో లాంటి పనులు చేసుకుంటూ విద్యార్థులు నిరుద్యోగులుగా తయారయ్యారని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మీరు రాష్ట్రం లో నెలకొన్న విద్యారంగా సమస్యలు పరిష్కరించకుండా ఎన్ని విదేశీ పర్యటనలు చేసి రాష్ట్రానికి కంపెనీలు తీసుకోని వచ్చిన ఈ రాష్ట్రాం లోని విద్యార్థులకి ఉపాధి కల్పిస్తారని భావించడం లేదు అని పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం కూడా పట్టకుండా ఉన్నాయి,హాస్టల్ విద్యార్థుల కంటే జైలు ఖైదీల కే మౌలిక వసతులు కల్పిస్తున్నారు, పేద మధ్యతరగతి హాస్టల్ విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని మండిపడ్డారు. హాస్టల్ విద్యార్థులకు రోజుకు 53 రూపాయల బడ్జెట్ కేటాయిస్తూ జైల్లో ఉంటున్న ఖైదీలకు రోజుకు 150 రూపాయలకు పైగా బడ్జెట్ కేటాయిస్తున్నారని తెలిపారు. నారా లోకేష్ మీకు విద్యారంగ సమస్యలు పరిష్కరించడం చేతకాకపోతే విద్యాశాఖ మంత్రి గా మీరు విద్యార్థులకి మంచి చేస్తారని మేము భావించడం లేదు, కాబట్టి తక్షణమే రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రమణ, ప్రశాంత్, సహాయ కార్యదర్శిలు జగన్, చందు నాయకులు శుభాని, వర్మ తదితరులు పాల్గొన్నారు.

# డోన్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా రాజా రేణుక



**డోన్ ప్రజా జ్యోతి:** డోన్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా రాజా రేణుక పదవి బాధ్యతలు చేపట్టారు. అధికారికంగా జనవరి 5వ తేదీ ఉత్తర్వులు కగా శుక్రవారం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు బాధ్యతలు చేపట్టారు... ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ రేణుక కు మార్కెట్ యార్డ్ సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. పాలకవర్గం సభ్యులుగా ఆదిలక్ష్మి, చాముండేశ్వరి, వెంకటేశ్వరమ్మ, రామ తిమ్మా రెడ్డి, గోపి నాయక్, సాంబశివుడు, మహమ్మద్ రఫీ, తలారి లక్ష్మీదేవి, లక్ష్మిరెడ్డి, సుధారాణి, నాగ మోహన్ రెడ్డి, మద్దిలేటి స్వామి, అజ్మత్, ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కార్యదర్శి మాధవ కృష్ణారెడ్డి రెడ్డి, అసిస్టెంట్ సూపర్వైజర్ రామకృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పుష్పాలతో డ్రైవర్లకు స్వాగతం





**పోరుమామిళ్ల అర్బన్ జనవరి 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** డ్రైవరన్నా..నీకు సలాం..అందుకో ఈ పుష్పాలు అంటూ డ్రైవర్లకు బద్వేలు డిపో మేనేజర్ నిరంజన్ పుష్పాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.కడపజిల్లాపోరుమా మిళ్ల ఆర్టీసీ బస్టాండ్ లో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా డ్రైవర్ల కు కండక్టర్లకి పుష్పములు అందజేసి శుభాకాంక్షలుతెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఎన్నిబాధలున్నా,సమస్యలు ఉన్నా వాటన్నింటినీ పక్కనబెట్టి తనను నమ్ముకుని ప్రయాణంచేస్తు న్న ప్రయాణికుల భద్రత కోసం కన్ను ఆర్పకుంకుండా వాహనాన్ని నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేడ్రైవ రన్నకు చేతులు జోడించిపూజించా లన్నారు.తగుసూచనలు, సలహాలు తమ సందేశం ద్వారాతెలియజేస్తూ ప్రమాదాలుజరగకుండాతీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించా రు. ఈకార్యక్రమంలో సుమారు 20 మంది ఆర్టీసీ ఉద్యోగులు,ఆర్టీసీ కంట్రోలర్ జమాల్ బాషా,డ్రైవర్ లు,కండక్టర్ లు పాల్గొన్నారు.

# విద్యార్థులు తప్పక తెలుసుకోవాలి

**పోరుమామిళ్ల అర్బన్ జనవరి 24(ప్రజా జ్యోతి ప్రతినిధి)** విద్యా వికాస్ సేవా సమితి తరుపున నాగేంద్ర బాబు, శ్రీనివాసరెడ్డి గారి ఆధ్వర్యంలో పలు పాఠశాలల విద్యార్థులకు రామాయణంపై పోటీ పరీక్షలు నిర్వహణ.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని నిర్వాహకుల అభిప్రాయం ప్రకారం ఈ పోటీల వెనుక ఉన్న ప్రధాన లక్ష్యాలు నైతిక విలువలు విద్యార్థి దశ నుంచే రామాయణంలోని గొప్పతనాన్ని, నైతిక విలువలను నేర్పించడం. సాంస్కృతిక అవగాహన దేశవ్యాప్తంగా రామాయణం పట్ల అందరిలో అవగాహన కల్పించడం.రామాయణం విద్యార్థులకు ఎందుకు నేర్చుకోవాలిఅంటే రామాయణం కేవలం ఒక పురాణం మాత్రమే కాదు, అది ఒక జీవన విలువల పాఠం. విద్యార్థులు దీని ద్వారా క్రమశిక్షణ శ్రీరాముడి ఆజ్ఞా పరిపాలన, పితృవాక్య పరిపాలన .కట్టుబాటు కుటుంబం పట్ల, సమాజం పట్ల బాధ్యతగా ఉండటం.నిర్ణయాత్మక శక్తి కష్టకాలంలో ధైర్యంగా ఎలా ముందడుగు వేయాలో తెలుసుకోవడం. ప్రధానమని పేర్కొన్నారు.

# ప్రశాంతంగా పోరుమామిళ్ల మండల సర్వసభ్య సమావేశం




**పోరుమామిళ్ల అర్బన్ జనవరి 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** మండలంలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారమే అజెండాగా మండల సర్వసభ్య సమావేశం కొనసాగింది. వైస్ ఎంపీపీ సి. బాషా అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీూసుధ, మీూజ గోవిందడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలోనే రాజకీయాలని మిగిలిన సమయంలో మనమందరం ప్రజాసేవకులమన్నది మరవకూడదన్నారు. పార్టీలకు వర్గాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేయాలన్నారు.

# ఉడుములపాడు గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం





**డోన్ ప్రజాజ్యోతి :** మండలంలోని ఉడుములపాడు గ్రామంలో స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాలను సమర్థ నిర్వహణకు కీలకమైన చర్య ప్రారంభమైంది. ప్రతి ఇంటి నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించేందుకు ఏర్పాటు చేసిన నూతన "స్వచ్ఛ రథం" వాహనాన్ని డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "తుక్కు ఇవ్వండి సరుకులు తీసుకోండి" అనే నినాదంతో ఈ స్వచ్ఛ రథం ఇంటింటికీ వెళ్లి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తుంది. ప్రజలు తమ ఇంట్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను అందిస్తే, వాటి బదులుగా నిత్యావసర సరుకులను రథం సిబ్బంది అందజేస్తారు. సేకరించిన వ్యర్థాలను రీసైక్లింగ్?కు పంపడం ద్వారా పర్యావరణ సంరక్షణకు ఈ కార్యక్రమం దోహదపడనుంది అని ఎమ్మెల్యే కోట్ల పేర్కొన్నారు.ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి కలిగే దుష్ప్రభావాలను తగ్గించాలంటే ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజల చురుకైన భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే వ్యర్థాల సరైన నిర్వహణ తప్పనిసరిగా అమలు చేయాలని ఎమ్మెల్యే కోట్ల తెలిపారు .ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో శుభ్రత మరింత మెరుగుపడటమే కాకుండా పర్యా వరణ పరిరక్షణకు కూడా గణనీయమైన తోడ్పాటు లభిస్తుం దని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబు సర్కారుపై కదిరి బాబురావు తీవ్ర విమర్శలు

## మార్కాపురం జిల్లా అభివృద్ధిపై నిర్లక్ష్యం

## భోగాపురం ఎయిర్‌పోర్ట్ క్రెడిట్ రాజకీయాలే



**కనిగిరి జనవరి 24 ప్రజాజ్యోతి :** మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేయడం కంటే ఆ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేయడమే ముఖ్యమని వైఎస్సార్?సీపీ పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు, కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబు రావు అన్నారు. శనివారం కనిగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పశ్చిమ ప్రకాశం ప్రాంతంలోని గిద్దలూరు, మార్కాపురం, ఎర్రగొండపాలెం, కనిగిరి నియోజకవర్గాలతో ఏర్పాటు చేసిన మార్కాపురం జిల్లా ఇప్పటికీ వెనుకబడిన స్థితిలోనే ఉందని చెప్పారు. గతంలో ప్రకాశం జిల్లాకు జరిగినట్లే, తగిన అభివృద్ధి చర్యలు చేపట్టకపోతే మార్కాపురం జిల్లా కూడా అదే పరిస్థితిని ఎదుర్కొనే ప్రమాదం ఉందని హెచ్చరించారు.మార్కాపురం జిల్లా మెట్టప్రాంతమని, వర్షాధారిత వ్యవసాయంపై రైతులు ఆధారపడుతున్నారని తెలిపారు. తాగునీరు, సాగునీటి సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. జిల్లా అభివృద్ధికి కీలకమైన వెలిగొండ ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.భోగాపురం ఎయిర్?పోర్ట్ నిర్మాణ పనులు 16 నెలల్లో పూర్తి చేయడం సాధ్యమా అని ప్రశ్నించిన కదిరి బాబురావు, ఆ ప్రాజెక్టుకు సంబంధించిన కీలక పనులు వైఎస్సార్?సీపీ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని పేర్కొన్నారు. అప్పట్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసిన ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు ఆ ప్రాజెక్ట్‌కు క్రెడిట్ తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. మహిళలకు ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్?మెంట్ వంటి పథకాలు ఇప్పటికీ అమలుకాలేదన్నారు. అమరావతిలో భూసేకరణ జరుగుతున్న నేపథ్యంలో భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం స్పష్టమైన భరోసా ఇవ్వాలని కోరారు.ఇంకా మిగిలిన కాలంలో అయినా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కదిరి బాబురావు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ షేక్ ఫయాజ్, కదిరి రమణయ్య, బొట్టు శ్రీను,మార్తల రామిరెడ్డి, ముత్యల ప్రతాప్, షేక్ షరీఫ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# చింతకొమ్మదిన్నె మండలం తాడిగొట్ల గ్రామంలో నువ్వుల పంటపై రైతులకు శిక్షణ





డా. ఎన్. కృష్ణ ప్రియ

**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి జనవరి 24:** చింతకొమ్మదిన్నె మండలం తాడిగొట్ల గ్రామంలో నువ్వుల పంట (సెసమం) యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏరువాక కేంద్రం సమన్వయకర్త డా. ఎన్. కృష్ణ ప్రియ నిర్వహించారు.
ఈ కార్యక్రమం షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక (ఎస్ సి ఎస్ పి) కింద ఐఐఓఆర్, హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో చేపట్టారు. శిక్షణా కార్యక్రమంలో నువ్వుల పంటలో విత్తనాల ఎంపిక నుంచి పంట కోత వరకు అనుసరించాల్సిన ఆధునిక, శాస్త్రీయ సాగు పద్ధతులపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డా. ఎన్. కృష్ణ ప్రియ మాట్లాడుతూ, నాణ్యమైన విత్తనాల ఎంపిక, సరైన విత్తన శుద్ధి, తగిన విత్తే సమయం, సిఫారసు చేసిన ఎరువుల వినియోగం, కలుపు నియంత్రణ, సమగ్ర పురుగులు--తెగుళ్ల యాజమాన్యం మరియు సరైన కోత పద్ధతులు పాటిస్తే నువ్వుల పంటలో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.

# సిపిఎం పార్టీని విమర్శించే స్థాయి టీడీపీ నాయకులకు లేదు

## ప్రోటోకాల్ ఉల్లంఘనలపై సిపిఎం మండల కమిటీ తీవ్ర విమర్శలు





**కూనవరం,జనవరి 24, ప్రజాజ్యోతి:** సచివాలయ ప్రారంభ కార్యక్రమంలో ప్రోటోకాల్?ను ఉల్లంఘించి, అనంతరం సిపిఎం పార్టీపై విమర్శలు చేయడం టీడీపీ నాయకులకు తగదని సిపిఎం మండల కమిటీ తీవ్రంగా ఖండించింది.ప్రభుత్వ కార్యాలయాల ప్రారంభోత్సవాల్లో పార్టీ జెండాలు ఏర్పాటు చేయడం ప్రభుత్వ విధానానికి విరుద్ధమని సిపిఎం మండల కమిటీ పేర్కొంది. సచివాలయ ప్రారంభంలో ప్రోటోకాల్ గురించి మాట్లాడే అర్హత టీడీపీకి లేదని స్పష్టం చేసింది.స్థానిక ప్రజాప్రతినిధులకు సరైన సమాచారం ఇవ్వకుండా, సర్పంచ్ అనుమతి లేకుండానే కార్యక్రమాన్ని నిర్వహించారని మండిపడింది. సర్పంచ్, ఎంపీటీసీ హాజరు లేకపోయినా ఫర్వాలేదన్న ధోరణితో, ప్రజలను పక్కన పెట్టి కంగారుగా ప్రారంభించడం వెనుక ఉద్దేశం ఏమిటని ప్రశ్నించింది.స్థానిక సర్పంచ్‌కు ముందుగానే సమాచారం ఇచ్చి ఉంటే, మరో సమయాన్ని కేటాయించే అవకాశం ఉండేదని పేర్కొంటూ, ఇది పూర్తిగా ఏకపక్ష నిర్ణయమని సిపిఎం ఆరోపించింది.సిపిఎం పార్టీ ఎప్పుడూ ఏ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులైనా గౌరవిస్తుందని, అధికారాన్ని అడ్డం పెట్టుకుని అడ్డదారులు తొక్కే రాజకీయ సంస్కృతి తమది కాదని స్పష్టం చేసింది. పదవి ఉన్నా లేకపోయినా ప్రజాసమస్యలపై నిరంతరం ప్రజల పక్షాన నిలబడే పార్టీ సిపిఎం అని తెలిపింది.ఈ రోజు ఎమ్మెల్యేపై కపట ప్రేమ చూపిస్తున్న నాయకులే, ఎన్నికల ముందు ఆమెను ఓడించాలంటూ ప్రచారం చేసిన విషయం ప్రజలకు తెలుసని గుర్తుచేసింది.అటువంటి నాయకులు సిపిఎంకు నీతులు చెప్పడం విడ్డూరమని వ్యాఖ్యానించింది.సిపిఎం పార్టీపై అనవసర విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని సిపిఎం మండల కమిటీ హెచ్చరించింది.ఈ సమావేశంలో మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, పాయం సీతారామయ్య, మడకం నాగమణి, మండల కమిటీ సభ్యులు కొమరం పెంటయ్య (వైస్ ఎంపీపీ), ఆవుల ఉపేంద్ర, తాల్లూరి శ్రీను, కర్నాటి శ్రీను, బొగ్గా సుబ్బయ్య, పొడియం రామారావు, తెల్లం తమ్మయ్య, బొగ్గా రామారావు, పాయం సత్యనారాయణ,ప్రజా ప్రతినిధులు ధర్ముల అమ్మాజీ, కారం జయసుధ, సోడే శంకర్, బొగ్గా వెంకమ్మ, సీనియర్ నాయకులు నాగరాజు,నానుపల్లి వెంకటేశ్వర్లు, ఆవుల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పౌరహక్కుల సంఘం నాయకులు అడ్వకేట్ క్రాంతి చైతన్య, మోహన్ కృష్ణ ను వెంటనే విడుదల చేయాలి

## కూటమి ప్రభుత్వం చర్యలను వ్యతిరేకిస్తూ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన




**గుంతకల్లు జనవరి 24 (ప్రజా జ్యోతి):** భారత కార్మిక సంఘాల సమాఖ్య( ఐ ఎఫ్ టి యు ) జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సురేష్ ఆధ్వర్యంలో పౌరహక్కుల సంఘం నాయకులు అడ్వకేట్ క్రాంతి చైతన్య, మోహన్ కృష్ణ ను వెంటనే విడుదల చేయాలని కూటమి ప్రభుత్వం చర్యలను వ్యతిరేకి స్తూ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలియజేశారు. కార్యక్రమం ఉద్దేశించి బి. సురేష్,, ఓ పి డియర్ జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ నాగరాజు మాట్లాడు తూ తిరుపతి పట్టణంలో ఈనెల 10, 11 తారీఖున పౌరహక్కుల సంఘం 20వ మహాసభలను నిర్వహించడం జరిగినది. మహాసభల ప్రచా రం కోసం ఉపయోగించిన ఫ్లెక్సీ బ్యానర్ లో జాతీయ చిహ్నాల ను అవహేళన చేసి అవమా నించి నారని ఆర?స?స్ బిజెపి కార్యకర్త ఒకరు పోలీసు లకు ఫిర్యాదు చేయడంతో 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పౌరహక్కుల సంఘం రాష్ట్ర నాయకులు అడ్వకేట్ క్రాంతి చైతన్య అడ్వకేట్ శ్రీమన్నారా యణ, అడ్వకేట్ చిలక చంద్ర శేఖర్, చిట్టిబాబు, రాజశేఖర్, వెంకటేశ్వర్లు, ఫ్లెక్సీ ప్రింటర్స్ యజమాని మోహన్ కృష్ణ మరి కొంతమంది మీద రాజ ద్రోహం నేరం కేసును కుట్రపూరితంగా అక్రమ బనాయించడం జరిగిన ది. వీరి లో అడ్వకేట్ క్రాంతి చైతన్య మోహన్ కృష్ణ లను 9వ తేదీన అరెస్టు చేసి రిమాం డ్ కు పంపించడం జరిగినది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ను తీవ్ర భయాందోళన కు గురి చేయాలని పూనుకోవ డం జరిగినది. ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం చర్యలను వ్యతిరేకిస్తూ శనివారం మున్సి పల్ కార్యాలయం ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర వివిధ ప్రజా సంఘాల నాయ కులు తీవ్ర నిరసన వ్యక్తం చేయడం జరిగిందని, పౌరహ క్కుల సంఘం నాయకుల మీద మోపిన అక్రమ రాజ ద్రోహం కేసులను రద్దు పరుస్తూ జైల్లో ఉన్న అడ్వకేట్ క్రాంతి చైతన్య, మోహన్ కృష్ణ వెంటనే విడుద ల చేయాలని డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వా నికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు జరుగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పిడిఎస్యు నియోజకవర్గ కార్యదర్శి వినోద్, ప్రజా సంఘా ల నాయకులు, ఏఐటీయూసీ కార్యదర్శి అడ్వకేట్ సురేష్, ఈశ్వరయ్య, కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు మాలిక్ సాబ్, వైయస్సార్ యువజన సంఘం కార్యదర్శి భాషిత్ , పి ఓ డబ్ల్యు పట్టణ కార్యదర్శి మాబూని, డివైఎఫ్ ఐ కార్యదర్శి సురేంద్ర, వైయస్సార్సీపి ఎస్సీ సెల్ కార్యదర్శి రాజశేఖర్ ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు రఘునాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత.

ఒక ముద్దాయి అరెస్టు.



**చింతూరు జనవరి 24 ప్రజాజ్యోతి :** పోలవరం జిల్లా పోలీసులు గంజాయి అక్రమ రవాణాపై కొనసాగుతున్న దాడులు ఒడిశా రాష్ట్రం నుండి అక్రమంగా తరలిస్తున్న ఆరు కేజీల గంజాయి ని చింతూరు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే పోలవరం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గత కొద్ది కాలంగా గంజాయి అక్రమ రవాణా ను అరికట్టేందుకు చాకచక్యమైన చర్యలు చేపట్టి ఏజెన్సీలోనే అన్ని పోలీస్ స్టేషన్ల ఎదుట రాత్రి పగలు వాహనాల తనకి చేస్తున్నారు. దీనివల్ల కొన్ని రోజులుగా గంజాయి అక్రమ రవాణా తగ్గింది. అయినప్పటికీ గంజాయి తరలించడానికి అనేకమార్గాలని ఎంచుకున్న రవాణా దారులు పైలెట్ వ్యవస్థను ఏర్పాటు చేసుకుని చెకింగ్ చేసే పోలీసులు కళ్ళుగప్పి గంజాయి తరలించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఎస్పీ ఆదేశాల మేరకు తనిఖీల నిర్వహణ ఆత్మకంగా చేపట్టిన నేపథ్యంలో శనివారం చింతూరు పోలీస్ స్టేషన్ ఎదుట ఎ ఎస్పి బొడ్డు హేమంత్ పర్యవేక్షణలో చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ, ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో 6 కేజీల గంజాయిని పట్టుకున్నారు. దాని విలువ మూడు లక్షల రూపాయలు ఉంటుందన్నారు. ఒరిస్సా రాష్ట్రం నుండి కర్నూలు జిల్లాకు తరలిస్తుండగా స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో కర్నూలు జిల్లా కల్లూరు మండలం బి క్యాంపు కు చెందిన పశుపల జగన్నాథ్ ను అరెస్ట్ చేశామని యస్,ఐ తెలిపారు అలాగే అతని వద్దనున్న ఆండ్రాయిడ్ ఫోన్ను, ఆధార్ కార్డును స్వాధీనం చేసుకొని, రిమాండ్ నిమిత్తం రంపచోడవరం కోర్టు లో హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు.

# ఆదివాసి ఇంటి నిర్మాణానికి జేకే సిటీ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్నిర్మాణ సామాగ్రి వితరణ.




**చింతూరు జనవరి 24 ప్రజాజ్యోతి :** పోలవరం జిల్లాలోని చింతూరు మండలం రామన్నపాలెం గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజన కుటుంబానికి ఇంటి నిర్మాణ సామాగ్రిని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ పైపులు సిమెంట్ రేకులను శనివారం అందజేశారు. నిరుపేద కుటుంబం అయినా సోడే వీరయ్య కు ఆర్థికంగా ఇబ్బందుల కారణంగా ఇల్లు నిర్మించుకునేందుకు వీలు పడకపోవడంతో జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ కు తనకు ఇంటి నిర్మాణానికి సహకరించాలని అభ్యర్థించడం జరిగింది. దానికి ఆయన వెంటనే స్పందించి ఇంటి నిర్మాణానికి కావలసిన సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు జాన్ సుందర్,అజీజ్,వినోద్. టిడిపి నాయకులు తమన్న దొర. వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పసుపులేటి సాల్మన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి జనవరి 24 :** స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా చింతకొమ్మదిన్నె మండలం 17వ డివిజన్?లో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్‌తో కలిసి కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రైనేజీ కాలువల అభివృద్ధి పనులను ప్రారంభించారు.అనంతరం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ, కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు. పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, స్వచ్ఛత కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. స్వచ్ఛమైన పరిసరాలు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ మునిసిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక టీడీపీ నాయకులు ఏటూరి రామచంద్రారెడ్డి, గంధం మోహన్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం.

చైర్ పర్సన్ టి.గౌతమి సోమశేఖర్.

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడమే మన భాధ్యత.ఆర్డీఓ వసంత బాబు.


ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్డీఓ వసంత బాబు,మున్సిపల్ కమిషనర్ వంశీ కృష్ణ.

ఎమ్మెల్యే అమిలినేని ఆశయాలకు అనుగుణంగా అడుగులు.




**కళ్యాణదుర్గం : జనవరి 24,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కళ్యాణదుర్గం పట్టణంలోస్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు,కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పూర్తిస్థాయి పారిశుద్ధ్య లోటులేని ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం శనివారం ఉత్సాహంగా జరిగింది.పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తూ,పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంతో ఆర్డీఓ కార్యాలయం మరియు తహశీల్దార్ కార్యాలయ పరిసరాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.?ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రెవెన్యూ డివిజన్ అధికారి వసంత బాబు మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్ మరియు మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ హాజరయ్యారు.అధికారులు స్వయంగా పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించి,పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యతను వివరించారు.ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు వారి ఆశయాలకు అనుగుణంగా అడుగులు వేయాలని,ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోముశేఖర్ మాట్లాడుతూ,కళ్యాణదుర్గం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.అభివృద్ధి మరియు పరిశుభ్రత విషయంలో ఆయన చూపుతున్న బాటలో మనమందరం సమన్వయంతో నడవాలని ఆమె పిలుపునిచ్చారు.కళ్యాణదుర్గం పట్టణాన్ని సుందరంగా మార్చే ఈ బృహత్తర కార్యక్రమంలో ?మున్సిపల్ అధికారులు?మెప్మా సిబ్బందిసచివాలయ సిబ్బందిపెద్ద సంఖ్యలో పాల్గొని తమ వంతు సహకారాన్ని అందించారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత కార్యక్రమం




**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 24 :** పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ రెహమాన్, ఎంపీడీవో భాగ్యలక్ష్మి అన్నారు. శనివారంస్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగముగా జీరో గ్యాప్ పారిశుద్ధ్యం అనే అంశంపై మండల పరిషత్ కార్యాలయం నుంచి అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు మరియు సిబ్బందితో ర్యాలీతో స్లోగన్లను పలుకుతూ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. అధికారులు మరియు సిబ్బందితో దుర్బలమైన లేదా సేవలందని ప్రాంతాలలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించలని ప్రజలకు అవగాహన కల్పించడము జరిగింది.ఈ కార్యక్రమం లో డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖరయ్య, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, పరివేక్షణ అధికారి సుబ్రహ్మణ్యం, మండల పరిషత్ సిబ్బంది , ప్రజా ప్రతినిధులు , పంచాయతీ కార్యదర్శి , సచివాలయ సిబ్బంది ఉపాధి, (వెలుగు ) సిబ్బంది , పారిశుధ్య సిబ్బంది మరియు స్కూలు విద్యార్థి, విద్యార్థినులు మొదలైన వారు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన మాఘ మాసం పూజా కార్యక్రమం



**గోపవరం జనవరి 24 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు మాఘ మాసం ప్రారంభంతో వైభవంగా హోమం,పలు రకాల నదులు బావుల జలాలతో స్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించడం జరిగినది,తదుపరి స్వామి. అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు, వీడియో కాల్ ధ్వారా జబర్దస్త్ యాక్టర్స్, పలు వురు ప్రముఖులు, సినిమా యాక్టర్ లు వీడియో కాల్ ధ్వారా దర్శించుకున్నారు తదుపరి వచ్చిన భక్తులు మాట్లాడుతూ స్వామి అమ్మ వారిని చూస్తూ ఉన్నంత సెపు చూడటానికి చాలా చూడ ముచట్ట గా ఉంటారు అన్ని అలాగే మాకు సకాలం లో మేము కోరిన కోరికలు నెర వేరుతూ ఉన్నాయి అని దీర్ఘకాలిక అనారోగ్యం సమస్యలు కూడా తొలగి పోతు ఉన్నాయి అని తెలియ జెయసారు అలాగే ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ 31/01/2026 వ తేదిన శుద్ధ శనిత్రయోదశి మాఘ మాసం సందర్భంగా స్వామి వారికి తైలాభిషేకం ఉంటుంది అని ఈ తైలాభిషేకంలో పాల్గొనటం వలన ఎలినాటి శని, అష్టమ శని, కుజ దోషం రాహు కేతు దోషాలు తొలగిపోతాయి అని అలాగే నవగ్రహాలన్నీ కూడా నవ నరసింహ స్వాముల ఆధీనంలో ఉంటాయి అని స్వామిని దర్శించుకుంటే మనకున్న సమస్యలన్నీ తొలగిపోతాయని అక్కడికి వచ్చిన భక్తులు చెప్పారు.

# కారు ,బుల్లెట్ బైక్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 24 :** రుద్రవరం మండలంలోని ముత్తలూరు గ్రామ సమీపంలో కారు బుల్లెట్ బైక్ ఎదురెదురుగా ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. గ్రామస్తులు వివరాల మేరకు శనివారం కర్నాటకకు చెందిన కారు ఆళ్లగడ్డ నుంచిఅహోబిలం వైపు వెళ్తుండగా నరసాపురం వైపు నుంచి ముత్తలూరుకు బుల్లెట్ బైక్ పై వస్తున్న శీను అనే వ్యక్తిని ఢీకొట్టడంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయన్నారు. దీంతో వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అన్నారు.

# మంచం పట్టిన పెన్షనర్లకు చేయూత



**జి.సిగడాం ,ప్రజా జ్యోతి న్యూస్ :**జి సిగడాం మండలం వాంద్రంగి గ్రామంలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ మంచం పట్టిన ఇద్దరు పెన్షనర్లకు,అలాగే మరో అయిదుగురికి ఐరిష్ నిర్వహించి జీవిత ధ్రువపత్రాలను అందజేశారు.స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం శాఖ ప్రధాన కార్యదర్శి పాలిశెట్టి సూర్యప్రకాశరావు,వాంద్రంగి దామోదరరావు ఆధ్వర్యం వహించారు.జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి అంకం ధర్మారావు పర్యవేక్షించారు.వ్యాధిగ్రస్తులైన విశ్రాంత ఉద్యోగులు,కుటుంబ పింఛనుదారులెవ్వరైనా ఫోన్ చేసి సమాచారం అందిస్తే వారింటికే వచ్చి ఐరిస్ ప్రక్రియను జరిపి జీవిత ధ్రువపత్రాలను అందజేయగలమని నిర్వాహకులు తెలిపారు.

# గ్రామానికి మరో హెల్త్ క్లినిక్ మంజూరు

- నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన అధికారులు



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండలం రాపాక గ్రామానికి మరో హెల్త్ క్లినిక్ మంజూరు అయింది. గ్రామంలో జనాభా ప్రకారం గ్రామానికి మరొక హెల్త్ క్లినిక్ మంజూరు చేయాలని టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు స్తానిక ఎమ్మెల్యే , రాష్ట్ర పి. యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి హెల్త్ క్లినిక్ నిర్మాణాన్ని చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు శనివారం నాడు పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ డి.ఈ , ఏ.ఈ ,టెక్నికల్ అసిస్టెంట్,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నిర్మాణం కొరకు స్థల పరిశీలన చేశారు. ఈ నిర్మాణం పూర్తయితే గ్రామంలో ప్రజలకు మరింత ప్రాధమిక సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు.


## అర్హులైన పేదలకు నివాస స్థలాలు కేటాయించాలి

సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు



**రాయచోటి జనవరి 24 ప్రజా జ్యోతి :** రాయచోటి మునిసిపాలిటీ పరిధిలోని 11 వ వార్డు గత 20 సంవత్సరాలుగా గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు నివాస స్థలాలు ఇవ్వాలని సిపిఐ రాయిచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అన్నారు శనివారం సాయంత్రం గుడిసెలో నివసిస్తున్న వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన పేద ప్రజల బ్రతుకులు మాత్రం ఏ మాత్రం మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికల ముందు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, ఇల్లు కట్టడానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాలు కాలం పూర్తవుతున్న కూటమి ప్రభుత్వం ఆ వైపున ఆలోచన చేయకపోవడం బాధాకరమన్నారు ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలో నివాసాలు నివాస స్థలాలు లేని నిరుపేదలు బాడుగ ఇళ్లల్లో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు, ఎన్నికల సమయంలో మాత్రం వీరు యొక్క ఓట్లు వేసుకొని గెలిచిన తర్వాత నాయకుల యొక్క ఆస్తులు స్థలాలు సంపద పెరుగుతుంది తప్ప పేద ప్రజలకు మాత్రం జానెడు జాగా కానీ సెంటు భూమి కానీ ఇవ్వకపోవడం దారుణం అన్నారు ఇప్పటికైనా అర్హులైన పేదలందరికీ మీరు ఎన్నికల ముందు హామీ ఇచ్చిన మేరకు నివాస స్థలాలు నివాసాలు మంజూరు చేయాలని లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసి పేదలకు నివాస స్థలాలు పంపిణీ చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు పి ఆంజనేయులు, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కే ఓబులేసు, కత్తి సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు

## నరసాపురం గ్రామంలో ఘనంగాపార్వేట ఉత్సవాలు.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 24:** రుద్రవరం మండలంలోని నరసాపురం గ్రామంలో ఫార్వేట ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శనివారం అహోబిలం లక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవాల్లో భాగంగా గ్రామంలోని ఎంపిక చేయబడిన తెలుపులపై ఉత్సవ పల్లకినికొలువు తీర్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్దలతో ఘనంగా పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఎలాంటి ఆ వాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై జయప్ప ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పేరుపేరునా!ధన్యవాదాలు!.

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్!..



**వి.ఆర్.పురం,జనవరి24(ప్రజాజ్యోతి)** వరరామచంద్రాపురం మండలంలో శుక్రవారం జరిగిన ,ప్రజా ధర్బార్,పరామర్శలు,కొత్తగా పార్టీలో చేరికలు,రంపచోడవరం నియోజకవర్గ,శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి,పర్యటనను మీడియా మాధ్యమాలలో ప్రచు ప్రచురించి ప్రజలను ప్రజాదర్బార్ కార్యక్రమానికి,భారీ సంఖ్యలోవచ్చి తమ సమస్యలపై విన్నపాలు వివరించి పర్యటన కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లి మాకార్యక్రమాన్ని విజయవంతంలో కృషిచేసిన కీలకపాత్ర పోషించినపాత్రికేయ సోదరులందరికీపేరు,పేరునా,ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.మీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్.

## గ్రీవెన్స్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న అర్జీదారులు



**ఆళ్లగడ్డ జనవరి 24 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అర్జీదారులు పాల్గొనడం జరిగింది.ఆళ్లగడ్డ మండల పరిధిలోని ప్రజలు 160 కు పైగా అర్జీలు ఇవ్వడం జరిగిందని, ముఖ్యంగా ఉండడానికి ఇల్లు, వృద్ధాప్య పెన్షన్, వికలాంగుల పెన్షన్ పెంపు, రెవెన్యూ సమస్యలు, సీసీ రోడ్లు డ్రైనేజ్ వంటి సమస్యలు ఎన్నో తన దృష్టికి రావడం జరిగిందని ప్రజలు ఇచ్చిన అర్జీలకు సంబంధించిన అధికారులతో అక్కడే మాట్లాడి సమస్యలన్నీ త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశించడం జరిగింది.ఆళ్లగడ్డ మండలంలో ఏ సమస్యలు లేకుండా ప్రతి ఒక సమస్యను పరిష్కరించి ఆళ్లగడ్డ అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటామని,ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చిన ప్రకారం ఆళ్లగడ్డ తాలూకాలో 5000 ఉద్యోగాలు తెప్పిస్తానని నిరుద్యోగ యువతీ యువకులు ఎక్కడా కూడా లేకుండా చూసుకుంటానని, వైసిపి ప్రభుత్వం లాగా మాటలకే పరిమితం కాకుండా,పనులు చేసి చూపిస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

# బాలికా దినోత్సవం వేళ మురిసిన విద్యార్థిని విద్యార్థులు.

### విద్యార్థులు,ఉపాధ్యాయులు కోరిన కోర్కెను రెండు రోజులకే నెరవేర్చిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్.


### బద్దే నాయక్ చేతుల మీదుగా లక్ష్మంపల్లి పాఠశాలకు మైక్ సెట్ వితరణ.




**కళ్యాణదుర్గం : జనవరి 24,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** శెట్టూరు మండలం లక్ష్మంపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బాలిక దినోత్సవం సందర్భంగా వారికి అపురూపమైన కానుక అందింది.విద్యార్థుల విన్నపాన్ని మన్నించి,వారి సాంస్కృతిక ప్రదర్శనలు మరియు ప్రార్థన కార్యక్రమాల కోసం సుమారు రూ.14,000 విలువైన మైక్ సెట్?ను బద్దే నాయక్ పాఠశాలకు శనివారం విరాళంగా అందజేశారు.విద్యార్థులు,ఉపాధ్యాయులుకోరిన రెండు రోజులకే వారి కోరికను నెరవేర్చిన ఆపద్బాంధవుడు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్.?రెండు రోజుల క్రితం బద్దే నాయక్ తన వ్యక్తిగత పనుల నిమిత్తం పాఠశాల ముందు నుంచి వెళ్తుండగా,విద్యార్థులు ఆయనను కలిసి తమ పాఠశాలలో ప్రార్థనలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి మైక్ సెట్ లేని ఇబ్బందిని వివరించారు.రాబోయే గణతంత్ర దినోత్సవం నాటికి మైక్ సెట్ ఉంటే బాగుంటుందని వారు విన్నవించారు.?పిల్లల ఆసక్తిని,అవసరాన్ని గుర్తించిన ఆయన,వెంటనే స్పందించి నేడు జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా పాఠశాలకు విచ్చేసి మైక్ సెట్‌ను అందజేయడం జరిగింది.ఇచ్చిన మాటను ఇంత త్వరగా నిలబెట్టుకోవడం పట్ల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడే ఇటువంటి సేవా కార్యక్రమాలు అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఈ ?కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ సిబ్బంది ప్రధానోపాధ్యాయులుసామ్య నాయక్,ఉపాధ్యాయులుశాంతా దేవి,లక్ష్మిదేవి,సురేఖ,గీతావాణి,ఫహిమా,వన్నూరుస్వామి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శుభ్రత పనులను పర్యవేక్షించిన ఇర్ఫాన్ భాష





### 13వ వార్డులో మురికి కాలువల సమస్యపై తక్షణ చర్యలు

### వారానికి మూడు రోజులు పూడిక తీయాల్సిన కాలువలు సకాలంలో తీయకుండా నిర్లక్ష్యం!

### ప్రజల ఆరోగ్యంపై రాజీ లేదు!

**జనవరి 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రజా సమస్యలు ఎక్కడ ఉన్నా కాంగ్రెస్ పార్టీ అక్కడ ఉంటుందని మరోసారి నిరూపిస్తూ, శనివారం ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష 13వ వార్డులో ప్రజల సమస్యల పరిష్కార దిశగా మునిసిపల్ కమిషనర్తో పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో మైదుకూరు రోడ్ సున్నం బట్టి ప్రాంతంలోని మురికి కాలువల్లో ఏర్పడిన చెత్తాచెదారాలను గుర్తించిన ఇర్ఫాన్ భాష మున్సిపల్ కమిషనర్?కు వివరించారు. దాంతో మున్సిపల్ సిబ్బంది అక్కడి మురికి కాలువల్లో ఉన్న వ్యర్థాలను తొలగించారు. అయితే, వార్డులోని మురికి కాలువల్లో క్రమం తప్పకుండా పూడిక తీయకపోవడంపై ఇర్ఫాన్ భాష అసంతృప్తి వ్యక్తం చేశారు. వారానికి మూడు రోజులు పూడిక తీయాల్సిన క్రమంలో ఈ పనులను నిర్లక్ష్యం చేయడంపై శానిటేషన్ ఇన్స్పెక్టర్ మరియు సచివాలయ శానిటేషన్ సెక్రెటరీలను ఆయన ప్రశ్నించారు. మురికి కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల దుర్వాసనతో పాటు ప్రజలకు ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇకపై ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా క్రమం తప్పకుండా శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం అక్కడే ఉండి మురికి కాలువల్లోని వ్యర్థాలను పూర్తిగా తొలగించే పనులను స్వయంగా పర్యవేక్షించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించబడటంతో స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఇర్ఫాన్ భాష మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రథమ లక్ష్యం. ప్రతి వార్డు, ప్రతి ప్రాంతం మాకు ముఖ్యం," అని తెలిపారు.

## శుభ్రత పనులను పర్యవేక్షించిన ఇర్ఫాన్ భాష

### 13వ వార్డులో మురికి కాలువల సమస్యపై తక్షణ చర్యలు

### వారానికి మూడు రోజులు పూడిక తీయాల్సిన కాలువలు సకాలంలో తీయకుండా నిర్లక్ష్యం!

### ప్రజల ఆరోగ్యంపై రాజీ లేదు!



**జనవరి 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రజా సమస్యలు ఎక్కడ ఉన్నా కాంగ్రెస్ పార్టీ అక్కడ ఉంటుందని మరోసారి నిరూపిస్తూ, శనివారం ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష 13వ వార్డులో ప్రజల సమస్యల పరిష్కార దిశగా ముని సిపల్ కమిషనర్తో పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో మైదుకూరు రోడ్ సున్నం బట్టి ప్రాంతంలోని మురికి కాలువల్లో ఏర్పడిన చెత్తాచెదారాలను గుర్తిం చిన ఇర్ఫాన్ భాష మున్సిపల్ కమిష నర్‌కు వివరించారు. దాంతో మున్సి పల్ సిబ్బంది అక్కడి మురికి కాలు వల్లో ఉన్న వ్యర్థాలను తొలగిం చారు. అయితే, వార్డులోని మురికి కాలువల్లో క్రమం తప్పకుండా పూడిక తీయకపోవడంపై ఇర్ఫాన్ భాష అసంతృప్తి వ్యక్తం చేశారు. వారానికి మూడు రోజులు పూడిక తీయాల్సిన క్రమంలో ఈ పనులను నిర్లక్ష్యం చేయడంపై శానిటేషన్ ఇన్స్పెక్టర్ మరియు సచివాలయ శానిటేషన్ సెక్రెటరీలను ఆయన ప్రశ్నించారు. మురికి కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల దుర్వాసనతో పాటు ప్రజలకు ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇకపై ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా క్రమం తప్పకుండా శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం అక్కడే ఉండి మురికి కాలువల్లోని వ్యర్థాలను పూర్తిగా తొలగించే పనులను స్వయంగా పర్యవేక్షించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించబడటంతో స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఇర్ఫాన్ భాష మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రథమ లక్ష్యం. ప్రతి వార్డు, ప్రతి ప్రాంతం మాకు ముఖ్యం," అని తెలిపారు.

## అటవీశాఖ అధికారులు పులిని బంధించి పట్టుకోవడానికి చర్యలు తీసుకుంటున్నారు

-పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





**బుట్టాయగూడెం జనవరి24(ప్రజాజ్యోతి):-** ప్రజలకు పులి నుండి ఎటువంటి ప్రమాదం జరగకుండా రక్షించేందుకు అటవీశాఖ అధికారులు ప్రభుత్వము పనిచేస్తుందని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అన్నారు.గత నాలుగు రోజులుగా బుట్టాయగూడెం మండల ప్రాంత ప్రజలకు,అటవీ శాఖ అధికారులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న పులి శుక్రవారం రాత్రి మండలంలోని కోట నాగవరంలో యండ్రప్రగడ సూర్య రావు పశువుల మందపై దాడి చేసి ఒక దున్నపోతుని లాక్కెళ్లి చంపివేసింది.శనివారం స్థానికులు ఈ విషయాన్ని అటవీశాఖ అధికారులకు తెలియజేయగా వారు వచ్చి పులి పాదముద్రలను సేకరించి డ్రోన్ కెమెరాలతో ఆ ప్రాంతమంతా జల్లడిపట్టారు కానీ పులి కనిపించలేదు.విషయం తెలుసుకున్న పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు సంఘటన స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని పరిశీలించి బాధిత కుటుంబంతో మాట్లాడి ప్రభుత్వం నష్ట పరిహారం అందిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనులు ఏర్పాటు చేసి రెండు రోజుల్లోనే పులిని బంధించడానికి అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు.పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.పులి దాడిలో నష్టపోయిన వారికి ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని అన్నారు.అలాగే పులి సంచరించే గ్రామాలలోని ప్రజలను అప్రమత్తం చేసేందుకు టాంటాం వేయించి, ట్రాప్ కెమెరాలు,లైట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ప్రజలు అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.ప్రజలకు ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ప్రభుత్వం,అధికారులు చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు.

# స్వచ్ఛ రథం ప్రారంభోత్సవానికి ఆహ్వానించి కూటమి నాయకులనుఅవమానపరిచిన అనంతగిరి ఎం.పీ.డీ.వో ప్రభాకర్రావు.

## ఎంపీడీవోతీరుకుఆగ్రహించిఅనంతగిరి అంబేద్కర్ విగ్రహం వద్ద కూటమి నాయకులు నిరసన.





**అనంతగిరి మండలం. జనవరి 24. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 18.నెలలలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వం ముందుకు దూసుకుపోతున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న జిల్లాలు. మండలాలు.పంచాయితీలు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలనేభావనతో ప్రభుత్వం మండలాల వారిగా స్వచ్ఛరథం నూతన వాహనాలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగా కూటమినాయకులను ఆహ్వానించి వాహనాల ప్రారంభోత్సవ కార్యక్రమంచేపట్టాలని సంబంధిత అధికారుల కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి ఉంది. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద శనివారం నాడు ఉదయం 10. గంటలకు స్వచ్ఛరథం ప్రారంభోత్సవ కార్యక్రమం ఉన్న నేపథ్యంలో మండల కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు. జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి. అరకు పార్లమెంట్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు రవీంద్ర. అరకు నియోజకవర్గం పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పాంగి రాధిక. మండల క్లస్టర్ ఇంచార్జిబాబి. మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్రావు. రాష్ట్ర లేబర్ కమిషన్ సభ్యుడు జోగులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు. పార్టీ కార్యకర్తలు కార్యక్రమానికి హాజరయ్యారు. స్వచ్ఛరథం ప్రారంభకార్యక్రమం 10.గంటలు సమయం దాటి12.గంటలు అవుతుందని కార్యక్రమం ప్రారంభిద్దామనిఎం.పీ.డీ.వో ప్రభాకర్ రావు వద్దకు కూటమి నాయకులువెళ్లికోరగా సమయం మించిపోయిన పరవాలేదు. వై.సి.పి ఎం.పీ.పీ వచ్చేవరకు కార్యక్రమం నిర్వహించడానికి వీలులేదని ప్రోటోకాల్ పాటించాలని కూటమి నాయకులతో సంబంధం లేదని ఎం.పీ.పీ వచ్చేవరకు వేచి ఉండాలని లేకపోతే వెళ్ళిపోవచ్చుఅని అధికారి సమాధానం చెబుతూ కూటమి నాయకులనుఅవమానపరిచారని. నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎం.పీ.డీ.వో తీరుకు నిరసనగా అనంతగిరి అంబేద్కర్ విగ్రహం వద్దకూటమి నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టి. ఎం.పీ.డీ.వో ప్రభాకర్ డౌన్. డౌన్. కూటమి నాయకులను. ప్రభుత్వాన్ని అవమానపరిచిన సదర అధికారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమం అనంతరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు. మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి. అరకు నియోజకవర్గ పార్లమెంటు ఉపాధ్యక్షుడు రవీంద్ర. అరకు పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి రాధిక. రాష్ట్ర లేబర్ కమిషన్ సభ్యుడు జోగులు .తదితరులుమాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రారంభోత్సవ పథకాలు కూటమి నాయకుల చేత కార్యక్రమాలుజరిపించాలని ఒకపక్క ప్రభుత్వం చెప్తుంటే అందుకు విరుద్ధంగా అనంతగిరి ఎం.పీ.డీ.వో ప్రభాకర్ రావు ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ వైసిపి పార్టీ నాయకులుచేతస్వచ్ఛరథం ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవడం కూటమి నాయకులకు ఆహ్వానించి అవమానపంచడం ఎంతవరకు సమంజసమని నాయకులు ప్రశ్నించారు. ఎం.పీ.డీ.వోపూర్తిగా వైసీపీ నాయకులకు వత్తాసుపలుకుతూ ప్రారంభోత్సవ కార్యక్రమాలు. అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపరుస్తున్నారని నాయకులు ఆరోపించారు. ఇటువంటి అధికారి మండలంలో ఉంటే అభివృద్ధి అనేది ఉండదని పూర్తిగా కుంటుపడుతుందని ఆరోపించారు. ఎం.పీ.డీ.వో ఇష్టరాజ్యాంగ వ్యవహరిస్తున్నారని సస్పెండ్ చేయాలని జనసేన పార్టీ అధ్యక్షులు మురళి డిమాండ్ చేశారు. ఎం.పీ.డీ.వో తీరుపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని అధ్యక్షుడు సుబ్బారావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూర్యభగవానుడి ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలి

– ప్రజలందరికీ రథసప్తమి శుభాకాంక్షలు – మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం



**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్:**ప్రత్యక్ష దైవం అయినటువంటి సూర్యభగవానుడి ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని మాజీ స్పీకర్ , వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం అన్నారు. రథసప్తమి వేడుకను పరిష్కరించుకుని రాష్ట్ర ప్రజలకు , వైఎస్సార్సీపీ నాయకులకు, కార్యకర్తలకు,అధికార యంత్రాంగానికి,ప్రజాప్రతినిధులకు రథసప్తమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ప్రజల జీవితంలో ఆయురారోగ్యాలను ,సకల శుభాలను చేకూర్చాలన్నారు.. ఆ సూర్య భగవానుని కరుణా కటాక్షాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ,సకల లోకాలకు వెలుగునిచ్చే సూర్యుడు ప్రజల జీవితాల్లో కూడా వెలుగులు నింపాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజలకు రథసప్తమి శుభాకాంక్షలు

– వైకాపా రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) దుంపల రామారావు



**శ్రీకాకుళం, ప్రజాజ్యోతి న్యూస్:**రథసప్తమి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు , వైఎస్సార్సీపీ నాయకులకు, కార్యకర్తలకు,,ప్రజా ప్రతినిధులకు వైకాపా రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్) , ఇచ్ఛాపురం ,పలాస నియోజకవర్గాల పరిశీలకులు , రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు రథసప్తమి శుభాకాంక్షలు తెలిపారు. ఆ సూర్య భగవానుడి కృపతో ప్రతీ ఒక్కరి జీవితంలో ఆరోగ్యం , ఆనందం,ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రథసప్తమి పండుగ సమాజంలో ఐక్యత ,సద్భావాలను పెంపొందించేలా నిలవాలని ,ప్రతీ ఒక్కరి జీవితంలో శుభాలను చేకూర్చాలని తెలిపారు.

# అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా పట్టణంలో ర్యాలీ



**జనవరి 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** పట్టణంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ టీబీ రోడ్డు 2 పరిధిలోని శాస్త్రి నగర్ నందు జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ర్యాలీ జరిగినది. ఈ ర్యాలీని ఉద్దేశించి మాజీ శాసనమండలి సభ్యుడు డాక్టర్. బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ ఆడపిల్లను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, బ్రతకనిద్దాం, రక్షిద్దాం, ఆడపిల్ల దేశానికి గర్వకారణము అని తెలియజేశారు. వైద్యాధికారి మధు కుమార్ మాట్లాడుతూ ఆడపిల్లను చదివించడం వల్ల సాంఘికంగా సామాజికంగా కుటుంబానికి ఎంతో ఉపయోగపడతారు అని తెలియజేశారు కమ్యూనిటీ ఆర్గనైజర్, సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆడపిల్ల ఇంటికి దీపం, ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా చదివించాలని తెలియజేశారు . డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్. శోభారాణి మాట్లా డుతూ సృష్టికి మూలము ఆడబిడ్డ, స్కానింగ్ లో ఆడపిల్ల అని, తెలిసి ఎవరైనా అబార్షన్ చేస్తే అబార్షన్ చేసిన డాక్టర్స్ కు, చేయించుకున్న వారికి చేయించుకోమని, బలవంతం చేసిన వారికి, ఐదు సంవత్సరాల నుండి పది సంవత్సరాల వరకు జైలు శిక్ష, ఐదువేల నుండి పది 50 వేల వరకు జరిమానా విధిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సెక్రటరీ ఉదయలక్ష్మి మరియు అంగన్వాడీ వర్కర్స్,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# గుంతకల్లు నియోజకవర్గం ప్రజల 50 సంవత్సరాల కల సహకారం అయింది

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు జనవరి 24 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ధర్మవరం గేట్ వద్ద ప్రజలు గత 50 సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు పడారని, రైల్వే అండర్ బ్రిడ్జి ప్రజల 50 సంవత్సరాల కల సహకారం అయిందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం పట్టణంలోని ధర్మవరం గేట్ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వారి సోదరుడు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి హాజర య్యారు. ముందుగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి గుంతకల్లు పట్టణ వాసులు టపాసులు పేల్చి, శాలువా కప్పి పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే భూమి పూజ చేసిన అనంతరం మాట్లాడుతూ గుంతకల్లు పట్టణ ధర్మవరం గేట్ వద్ద ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం నా దృష్టికి తీసుకురా వడంతో నేను వెంటనే సంబం ధిత అధికారులను సంప్రదించి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మన గుంతకల్లు పట్టణానికి భూమి సేకరణ మరియు పైపు లైన్ మార్చుటకు అలాగే ధర్మవ రం గేట్ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి 8 కోట్లు రూపా యలు మన గుంతకల్లు పట్ట ణానికి మంజూరు చేయడం జరిగినదని తెలియజేశారు. అలాగే ఇంతకుముందు ఎంతో మంది ఎమ్మెల్యే లు వచ్చారు వెళ్లారు కానీ ప్రజల రవాణా కు ఇబ్బంది గా వున్న ధర్మవరం గేట్ గురించి ఎవరు పట్టించుకో లేదు ఆరోజే మేము మాటిచ్చా ము కచ్చితంగా అండర్ బ్రిడ్జ్ తీసుకొని వచ్చి ట్రాఫిక్ సమస్య లు తీరుస్తామని అన్న విదంగా నే ఈరోజు అండర్ బ్రిడ్జ్ నిర్మా ణానికి భూమి పూజ చేయడం చాలా సంతోషం అని తెలిపా రు. గుంతకల్లు పట్టణ వాసులు మాట్లాడుతూ గుంతకల్లు పట్టణ ప్రజల 50 సంవత్సరాల కళా సహకారం చేసినందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి మరియు గుమ్మనూరు కుటుం బానికి గుంతకల్లు పట్టణ వాసు లందరూ రుణపడి ఉంటామని ఈ సభముఖంగా తెలియజేస్తు న్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు మరియు గుంతకల్లు పట్టణం మరియు మండల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు గుంతకల్లు పట్టణ వాసు పెద్ద ఎత్తున పాల్గొన విజయవంతం చేయడం జరిగినది.

# స్వచ్ఛ రథం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల



**జనవరి 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు నియోజకవర్గం గోపవరం గ్రామ పంచాయతీ పరిధిలోని యానాది కాలనీ నందు “స్వచ్ఛ రథం” కార్యక్రమంలో పాల్గొని స్వచ్ఛ రథం వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, డి ఎల్ పి ఓ నూర్జహాన్,ఇంచార్జి ఎంపీడీవో బాలన్న, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పట్నం లక్ష్మణ్,మాజీ పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి,బచ్చల ప్రతాప్, యానాది కాలనీ కార్యకర్తలు,ప్రజలు,అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ ఈ ఐ ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ కు జాతీయ స్థాయి అవార్డులు.


ప్రాజెక్టు సీఈవో జన్మే జయ మహా పాత్ర.



**ముత్తుకూరు, జనవరి 24( ప్రజా జ్యోతి)** ఎస్ ఈ ఐ ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ కు జాతీయస్థాయిలో అవార్డులు వచ్చినాయి. శనివారం ప్రాజెక్ట్ ఉన్నతాధికారులు మీడియాకు ఒక ప్రకటన ద్వారా వివరించారు. ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా యాజమాన్యం జాతీయస్థాయిలో ఫోరమ్ ఆఫ్ బిహేవియరల్ సేఫ్టీ నుండి ప్రతిష్టాత్మక బి ఎస్ అవార్డులను గెలుచుకున్నట్లు ప్రాజెక్ట్ యాజమాన్యం ప్రకటించింది. పూణేలో నిర్వహించిన 10వ వార్షిక జాతీయ బి బి ఎస్ సమావేశంలో ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ హెడ్ సునీల్ కుమార్ గుప్తా మరియు బృందానికి ఈ అవార్డులను ప్రదానం చేశారు. ప్లాటినం బెంచ్?మార్క్ అవార్డు, లాంగ్-టర్మ్ ఇంప్లిమెంటేషన్ సైట్ అవార్డు, బి బి ఎస్ లీడర్?షిప్ అవార్డు, బి బి ఎస్ అబ్జర్వర్స్ సర్టిఫికేట్ అవార్డులు ఉన్నట్లు ప్రాజెక్ట్ సీఈవో తెలియపరిచారు. ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సీఈఓ జనమేజయ మహాపాత్ర మాట్లాడుతూజాతీయ స్థాయిలో ఈ ప్రతిష్టాత్మక బి బి ఎస్ అవార్డులను అందుకోవడం సంస్థ అంతటా ప్రవర్తన ఆధారిత భద్రతను పొందుపరచడంలో మా అచంచలమైన నిబద్ధతకు నిదర్శనం అన్నారు . కార్యాలయంలో శూన్య హాని సాధించే దిశగా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బృందానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. బిహేవియరల్ సైన్స్ యొక్క అనువర్తనంగా, పరస్పర ఆధారిత భద్రతా సంస్కృతిని పెంపొందించడానికిశూన్య హాని వైపు ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అత్యంత ప్రభావవంతమైన విధానాలలో ఒకటిగా బిబిఎస్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు. ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ తన వాటాదారులకు దీర్ఘకాలిక విలువను సృష్టిస్తూనే నమ్మకమైన, స్థిరమైన ఇంధన పరిష్కారాలను అందించడానికి కట్టుబడి ఉందన్నారు. భద్రత, విశ్వసనీయత మరియు స్థిరత్వం దాని కార్యకలాపాల ప్రధాన అంశంగా, కంపెనీ భారతదేశానికి ఉజ్వల భవిష్యత్తును అందించడానికి దోహదపడుతూనే ఉందని ఆయన తెలిపారు. బిబిఎస్ పద్ధతులను కంపెనీ అమలు చేస్తోందన్నారు. భద్రతా నైపుణ్యంలో దాని నాయకత్వాన్ని బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.

# ఏలూరు గడ్డపై పసుపు జెండా రెపరెపలు జిల్లా టీడీపీ సారథిగా బడేటి చంటి.

ముఖ్య అతిథిగా సాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



**జనవరి 24 (ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి ):** ఏలూరు స్థానిక క్రాంతి కళ్యాణ మండపంలో జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ (చంటి) ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు భారీగా తరలిరావడంతో ఏలూరు నగరం పసుపుమయమైంది.?ముఖ్య అతిథిగా సాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరిఈ చారిత్రాత్మక ఘట్టంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ( సాప్ ) రాష్ట్ర డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొన్నారు. నూతన అధ్యక్షులు బడేటి చంటి మరియు జిల్లా కమిటీ సభ్యులకు ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు జిల్లాలో పార్టీ బలోపేతానికి జగదీశ్వరి తన పూర్తి మద్దతును ప్రకటించారు.2029 లక్ష్యంగా కార్యాచరణ బడేటి చంటిప్రమాణ స్వీకారం అనంతరం బడేటి రాధాకృష్ణ (చంటి) మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన అధినేత నారా చంద్రబాబు నాయుడు , లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. 2029 ఎన్నికల్లో ఏలూరు జిల్లాలో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా, ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని పార్టీని ముందుకు నడిపిస్తానని ధీమా వ్యక్తం చేశారుఈ వేడుకలో జిల్లా నూతన కమిటీ సభ్యులతో పాటు పలువురు కీలక నాయకులు పాల్గొన్నారు గంగిరెడ్ల మేఘాలదేవి టీడీపీ రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీషేక్ సుభాని టెలికం డైరెక్టర్ కురసం దుర్గారావు ఎస్టీ సెల్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఉప్పాటి వెంకటరావుయర్రమళ్ళ రాజు టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు చాపల చిన్నబాబు, పోతరాజు నరేష్ చౌదరి, కొవ్వాసు శ్రీనివాస్, మీడియం కనపరాజు దొర తదితరులు

# వైసీపీ నాయకుడు ఆలమూరు చంద్రశేఖర్ రెడ్డి కన్నుమూత.

## నివాళులర్పించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య.



**కళ్యాణదుర్గం : జనవరి 24,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** నేడు వైఎసర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలమూరు చంద్రశేఖర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడం పార్టీకి తీరని లోటని మాజీ ఎంపీ,కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య పేర్కొన్నారు.చంద్రశేఖర్ రెడ్డి మృతి విషయం తెలుసుకున్న తలారి రంగయ్య,వెంటనే బోరంపల్లి గ్రామంలోని ఆయన నివాసానికి చేరుకున్నారు.చంద్రశేఖర్ రెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.పార్టీ అభివృద్ధికి చంద్రశేఖర్ రెడ్డి చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ క్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి,వివిధ మండలాల కన్వీనర్లు,ఎంపీపీలు,జెడ్పీటీసీలు,స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## యాచకుడు మృతి.

**ముత్తుకూరు, జనవరి 24( ప్రజా జ్యోతి)** ముత్తుకూరు మండల కేంద్రంలో ప్రయాణికుల వసతి గృహం నందు ఓ యాచకుడు శనివారం మృతి చెందారు. రెవిన్యూ శాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీస్ కేసు నమోదు చేశామని అధికారులు తెలిపారు.

## దేవాలయ నూతన రాతి ముఖమండపం నిర్మాణం కోసం శిలా పూజ




**గుంతకల్లు జనవరి 24 (ప్రజా జ్యోతి):** కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో చల్లా అంజన్ ప్రసాద్ దాత్రుత్వంతో (హైదరాబాద్ వాస్తవ్యులు) దేవాలయ నూతన రాతి ముఖమండపం నిర్మాణంలో భాగంగా శనివారం శిలా పూజ నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మేడేపల్లి విజయరాజు, అను వంశిక ధర్మకర్త కె.సుగుణమ్మ, ప్రధాన అర్చకులు,వేద పండితులు, అర్చకులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల/ కళాశాల ను ప్రారంభించిన కమలాపురం ఎమ్మెల్యే



**జనవరి 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** : వల్లూరు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ జూనియర్ కళాశాలను ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్య రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు విద్యతోపాటు వసతి, భోజనం, మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విజన్?తో విద్యార్థులకు మేలు జరిగేలా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి బాటలో నడుస్తూ, దూరదృష్టితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని పని చేస్తున్నారని కొనియాడారు. అనంతరం వల్లూరు గ్రామంలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిపల్లెలో 30న నల్లనమ్మ తల్లి తిరునాల - ఎమ్మెల్యే పుత్తా రాక!



**జనవరి 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** వీరపునాయునిపల్లి మండలం కీర్తిపల్లెలో శ్రీ నల్లనమ్మ తల్లి 6వ వార్షికోత్సవ తిరునాళ ఈనెల 30న వైభవంగా జరగనుందని ఆలయ చైర్మన్ రామిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. 29న పూజలు ప్రారంభం కాగా మధ్యాహ్నము 2 గంటలకు ట్రాక్టర్ ట్రాలీ రివర్స్ పందెము జరుగునని, 30న ఉదయం అమ్మవారికి బోనాలు, అన్నదానం నిర్వహిస్తామన్నారు, సాయంత్రం 6 గంటలకు అగ్నిగుండ ప్రవేశం ఉంటుందన్నారు. 31న ఉదయం 8 గంటలకు న్యూ కేటగిరీ వృషభరాశుల బండలాగుడు పోటీలు ఉంటాయన్నారు. ఈ వేడుకలకు టిడిపి నేత పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి హాజరుకానున్నారని ఆయన పేర్కొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర మనందరి బాధ్యత - ఎంపిడిఓ రామచంద్రా రెడ్డి



**బ్రహ్మంగారిమఠం - ప్రజా జ్యోతి జనవరి 24 :** బ్రహ్మంగారిమఠం మండలంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం శనివారం ఎంపీడీవో రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామచంద్రారెడ్డి కక్కయ్య నగర్ గ్రామంలో పర్యటించి శానిటేషన్, వ్యక్తిగత మరుగుదొడ్లు, జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర థీమ్ తదితర వాటి పై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ ,ర్యాలీ నిర్వహించారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో కూడా స్వచ్ఛ ఆంధ్ర , స్వర్ణాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పై కార్యక్రమాల్లో డిప్యూటీ ఎంపిడిఓ వెంకటసుబ్బయ్య, మండల పరిషత్ పరిపాలన అధికారి నరసయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్, ఆర్డబ్ల్యూఎస్ , సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది , విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ భారతానికి మరణ శాసనం రాసిన నరేంద్ర మోడీ ప్రభుత్వం



**బద్వేల్ జనవరి 24 (ప్రజా జ్యోతి న్యూస్) :** కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇప్పటికే ఒకవైపు వ్యవస్థల నాశనం చేస్తూ ప్రజల యొక్క ఆర్థిక స్థితిగతుల పైన ప్రభావం చూపిస్తుంటే వ్యవసాయ కార్మికులకు కూలి పనులు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం పైన వామపక్ష పార్టీలు ఒత్తిడి తీసుకొచ్చి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని చేయిస్తే నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆ పథకాన్ని పేరు మారుస్తూ అనేకకొరులు పెట్టి గ్రామీణ పేదలకు ఉపాధి అవకాశాలు లేకుండా చేయడం కంకణం కట్టుకున్నారని అందుకే ఇప్పటికే కమ్యూనిస్టు పార్టీ ప్రచారం ఆందోళన కొనసాగిస్తున్నటువంటి తరుణంలో అందరూ ఐక్యమై ఈ చట్టాన్ని యధావిధిగా కొనసాగించే విధంగా ఉద్యమ స్వీకారం చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ ( సీపీఐ )కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర కోరారు శనివారం సిపిఐ బద్వేల్ ఏరియా కార్యవర్గ సమావేశం పివి రమణ అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ...... కేంద్ర ప్రభుత్వం చెబుతున్న వికసితభారత్ ఎక్కడ ఉందని ఈ దేశంలో పేదరికం ఆకలి దరిద్రం ఎప్పుడైతే అధిగమిస్తామో అప్పుడు మాత్రమే భారత్ వెలుతురు తప్ప నరేంద్ర మోడీ మాటలతో గారడి విద్యతో జరగదన్నారు మూడవసారి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దేశంలో ఉన్నటువంటి అన్ని వ్యవస్థలను తన జేబు సంస్థలు గా మార్చుకొని నిర్వీర్యం చేస్తున్నారని అది సరిపోదు నట్లు సంవత్సరాల తరబడి ప్రభుత్వాలపైన ఆందోళనలో పోరాటాలు చేసి తెచ్చుకున్న భూసంస్కరణ చట్టం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం సమాచార హక్కు చట్టం లాంటి వాటిపైన కూడా లేకుండా చేయాలని చూస్తున్నారని స్వాతంత్ర పోరాటంలో అగ్రగామిగా నిలిచిన మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ చట్టంలో తొలగించడం సరైంది కాదని నేడు వీజీ రాంజీ పథకం తీసుకొచ్చి వీర సావర్కర్ గాడ్సేలాంటి వాళ్లను చేర్చడం సిగ్గుచేటు అన్నారు గతంలో ఉపాధి హామీ పథకం 90% కేంద్ర ప్రభుత్వం వాటా పది శాతం రాష్ట్ర ప్రభుత్వం వాటాగా ఉంటే నేడు దాన్ని కుదింపు చేసి 60 శాతం కేంద్ర ప్రభుత్వం 40% రాష్ట్ర ప్రభుత్వం పెట్టడంలో ఆధ్వర్యంలో ఇప్పటికే ఈ పథకానికి రాష్ట్రంలో 10 శాతం నిధులుకూడా సరిగా ఇవ్వలేకుంటే నేడు 40 శాతం ఏ విధంగా ఇస్తారని పనులు కల్పించే విషయంలో కూడా ప్రతి ఒక్కరికి 45 50% సగటు చూపిస్తే మరి నేడు ఈ పథకం ద్వారా 125 రోజులు పని కల్పిస్తామని ప్రచారం చేసుకోవటం సరికాదన్నారు గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్పులు తీసుకురావడం అంటే గ్రామీణ ప్రాంతంలో నివసించే వ్యవసాయ కూలీలు పనులు లేక మళ్ళీ వలసలు బాట పట్టవలసి వస్తుందని గ్రామీణ భారతానికి మరణ శాసనం రాస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం తీరును ప్రతి ఒక్కరు ఎండగట్టాలని కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఇంత అన్యాయం చేస్తా ఉంటే కూడా రాష్ట్రంలో కూటమి నాయకులు ఏ ఒక్కరు కూడా నోరు మెదపకపోవడం దుర్మార్గమన్నారు వలసలు ఆత్మహత్యలు నివారించాలంటే ఈ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు అందుకే ఈనెల 24 నుంచి 30వ తేదీ వరకు భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (దీఖవీఖ) ఆధ్వర్యంలో గ్రామాల బాట పట్టి అవగాహన శిబిరాలు సభలు సమావేశాలు నిర్వహించి అనంతరం 30వ తేదీన పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కార్మికులను సంఘటితం చేసి సదస్సు నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ విజయలక్ష్మి ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ పట్టణ కార్యదర్శి పి బాలు ఏరియా సహాయ కార్యదర్శి ఇమ్మానియేల్ కార్యవర్గ సభ్యులు పడిగే వెంకటరమణ నాగేశం వర్మ, పెంచలయ్య శేషారెడ్డి,చెన్నయ్య జాకోబ్ షాహిదా పీరయ్య సలోమి తిరుమల పాల్గొన్నారు.


## ఏజెన్సీలో గిరిజన చట్టాలను నీరుగార్చుతున్నారు



**బుట్టాయగూడెం జనవరి24(ప్రజాజ్యోతి):-**ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు కాలరాస్తూ గిరిజన చట్టాలను నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతుదని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర అన్నారు.శనివారం మండలంలోని ఇనుమూరు గ్రామంలో కిల్లో సురేంద్ర మాట్లాడుతూ గిరిజనులు సాగు చేసిన పంటలను ధ్వసం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు.గిరిజనుల పంటలను నాశనం చేయడంలో పాత్ర పోషించిన ఎస్ఐ, తహసీల్దార్, గిరిజనేతరులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇనుమూరు గిరిజనులపై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలని, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ లింగరాజు,డిఎన్ వి డి ప్రసాద్,ధర్మల రమేష్ ,అశోక్ మాట్లాడుతూ గిరిజన పై తప్పుడు కేసులు పెట్టి నెల రోజుల నుంచి వేధిస్తున్నారని అన్నారు.గిరిజనులపై దాడి చేసి తిరిగి గిరిజనుల మీదే కేసులు పెట్టడం అనేది ఏజెన్సీ ప్రాంతంలో సర్వసాధారణమైపోయిందని అన్నారు.ఈ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ,గిరిజన కమిషన్ సభ్యులు పర్యటన చేసి ఇక్కడ జరుగుతున్న విషయాలపై నిజ నిర్ధారణలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలోని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు పోలోజు నాగేశ్వరావు,చుంద్రు బుల్లెమ్మ,కారం భాస్కర్, బురగం చంద్రం,కుర్సం భీమరాజు పాల్గొన్నారు.

## బాణాసంచ పేలుడు ప్రమాదానికి గుర్రై, చనిపోయిన సెక్యూరిటీ హరి కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలి

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్!



**జనవరి 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప నగరంలో సెవెన్ రోడ్స్ లో జరిగిన సెక్యూరిటీగా పనిచేస్తున్న హరి బాణాసంచనలో ప్రమాదానికి గుర్రై చనిపోవడం బాధాకరమని ,ఆ కుటుంబానికి అన్ని రకాల ఆదుకొని, కోటి రూపాయలు ఇచ్చి, కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటసుబ్బయ్య, చంద్రారెడ్డిలు సంయుక్త ప్రకటనలో జిల్లా అధికారులను కోరారు. ముఖ్యంగా పటాకులు జరిగిన సంఘటనలో పూర్తిగా విచారణ చేయాలని వారు కోరారు. ఇలాంటి తరుణంలో ప్రమాదానికి గురికావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రిమ్స్ లో మృత్యువుతో పోరాడి చనిపోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. అ కుటుంబానికి సంతాపాన్ని తెలియజేశారు. కనుక పిల్లల చదువులు, వారి బాగోగులు అన్ని రకాలుగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. అంతేకాకుండా ఆ కుటుంబానికి కోటి ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు . కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. అ కుటుంబానికి ఇళ్ల స్థలం ఇచ్చి ఇల్లు కట్టించాలని కోరారు.ఈ బాదాకర సంఘటనపై సమగ్ర విచారణ జరిపి కారకులపై చర్యలు తీసుకొని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## రాజ్యాంగం కాపాడాల్సిన బాధ్యత అందరిదీ : పొందుగల చైతన్య



**బాపట్ల జనవరి 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** దేశ ప్రజలకు రాజ్యాంగం హామీ ఇచ్చిన స్వేచ్ఛలు, హక్కులు, సమానత్వం పరిరక్షణే లక్ష్యంగా ఈ నెల 26వ తేదీ ఉదయం 10 గంటలకు డియ్యంపల్లి నుంచి టీచర్స్ కాలనీ వద్ద ఉన్న చిన్న అంబెద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు శనివారం విలేకరుల సమావేశంలో చైతన్య మాల యువసేన రాష్ట్ర అధ్యక్షులు పొందుగల చైతన్య ప్రకటించారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం ఉద్దేశ్యం రాజ్యాంగ స్ఫూహను ప్రజల్లో మరింత బలంగా చాటిచెప్పడమేనని ఆయన వివరించారు. దేశంలో మైనారిటీలు, దళితులపై జరుగుతున్న దాడుల పట్ల ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడికి రాజ్యాంగ హక్కులు సమానంగా వర్తించాలన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన మల్లెలరాజు, క్రిస్టియన్ సేవా సంఘం నేషనల్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ, దళితుల జీవితంలో బైబిల్ ఎంత ప్రాముఖ్యత కలిగి ఉందో, అదే విధంగా డా.బీ.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కూడా దళితుల హక్కుల రక్షణకు ఆధారమని అన్నారు. రాజ్యాంగం ద్వారానే సమానత్వం, న్యాయం సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత రాజ్యాంగ ఆత్మను అర్థం చేసుకుని సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ ర్యాలీకి వివిధ సామాజిక సంఘాలు, యువజన సంఘాలు, దళిత మరియు మైనారిటీ వర్గాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ సమావేశంలో పెరికల రూతు జే సెల్ బాబు, సలగల సురేష్, పెరికల చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు

## ఫుట్‌బోర్డ్‌పై వేలాడుతూ ప్రయాణిస్తున్న విద్యార్థులు..!




**జనవరి 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కమలాపురం కడప మీదుగా వెళ్లే ఆర్టీసీ బస్సులో ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణం! ఒక్క చిన్న ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత తీసుకుంటారు..?ఆర్టీసీనా..?అధికారులా..?లేక అమాయక విద్యార్థుల తల్లిదండ్రులేనా..?బస్సులు సరిపోవడం లేదు. రద్దీ పెరుగుతోంది. కానీ భద్రత మాత్రం పట్టించుకునే వారు లేరు! విద్యార్థుల ప్రాణాలు అంటే ఇంత చవకనా..?ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించిఅదనపు బస్సులు నడపి, ఫుట్ బోర్డ్ పై ప్రయాణం నివారించాలి లేదంటే ప్రమాదం తప్పదు ఇది నిర్లక్ష్యం కాదు నేరం విద్యార్థుల భద్రతపై చర్యలు తీసుకోండి.

# కూటమినాయకులను అవమానపరిచి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అనంతగిరి ఎం.పీ.డీ.వో ని సస్పెండ్ చేయాలి.

### జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు .



**అనంతగిరిమండలం. జనవరి 24. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రభాకర్ రావు కూటమి గిరిజన నాయకులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని ప్రభుత్వ పథకాలు వివరాలు. ప్రారంభోత్సవ కార్యక్రమాల యొక్క వివరాలు కోరిన అధికారి సమాచారం ఇవ్వకుండా దాటవేస్తున్నారని శనివారం నాడు జరిగిన స్వచ్ఛ రథం కార్యక్రమ నిర్వహణ ఒక ఉదాహరణని ప్రారంభోత్సవానికి కూటమి నాయకులకుపిలిపించి అవమానపరిచారని. అవమానం భరించలేక సదరు అధికారి తీరుకు నిరసనగా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టామని వైసిపి పార్టీకి తొత్తుగా ఎం.పీ.డీ.వో ప్రభాకర్ రావు వ్యవహరిస్తున్నారని స్వచ్ఛరథం ప్రారంభోత్సవ కార్యక్రమం ఎం.పీ.పీ చేస్తారని మీకు సంబంధం లేదని చెప్పడం ఎంతవరకు సమంజసం అని నాయకులు ప్రశ్నించారు. పూర్తిగా వైసిపి పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు స్పష్టమైందని అధికారి వైఖరి పై రాష్ట్ర జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని. జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి శనివారం నాడు ప్రజా జ్యోతి దినపత్రిక కలిసి తెలిపారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరైన మండల పరిషత్ నిధులు దుర్వినియోగం చేశారని విచారణ చేపడితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఎటువంటి తీర్మానాలు లేకుండా పనులు ప్రారంభించే నిధులు డ్రా చేశారని ఆరోపించారు. మరి కొన్నాళ్లపాటు సదరు ఎంపీడీవో మండలంలో విధులు నిర్వహిస్తే అవినీతి తప్ప అభివృద్ధి ఉండదని అధ్యక్షుడు మురళి స్పష్టం చేశారు. అనంతగిరి ఎంపీడీవో పూర్తిగా వైసిపి ముసుగులో ఉన్నారని. అధికారి పని తీరు సక్రమంగా లేదని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# బాల్యవివాహాల రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాలి

### బాలికల హక్కుల రక్షణకు సమిష్టి బాధ్యత : జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్ వాసుదేవ.





**బాపట్ల జనవరి 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాల్యవివాహాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి అన్నారు. బాల్యవివాహాల వల్ల కలిగే సామాజిక, ఆరోగ్య, విద్యాపరమైన అనర్థాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.మహిళా శిశు సంక్షేమ శాఖ, సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాల్య వివాహాల విముక్తి రథం ను శనివారం బాపట్లలో జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నేను భారతదేశంలో బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడుతాను అంటూ రథంపై కలెక్టర్ తొలి సంతకం చేసి ప్రతిజ్ఞ చేశారు.బాల్యవివాహాల రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దడమే లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఈ విముక్తి రథం 20 రోజుల పాటు పర్యటిస్తూ బాలికల హక్కులు, చట్టాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తుందన్నారు. “ఉజ్వల భవిష్యత్తు కోసం బాలికలను శక్తిమంతులను చేద్దాం -- బాల్యవివాహాలు అరికడదాం -- బాలికలను రక్షిద్దాం అనే నినాదంతో ఈ కార్యక్రమం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ ఉద్యమంలో ప్రజలంతా భాగస్వాములై సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, డీసీపీఓ పురుషోత్తం, పీఓ కృష్ణ, సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ డైరెక్టర్ కిషోర్, కోఆర్డినేటర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు లక్కిరెడ్డిపల్లి లో జరిగే హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

### గడప లోపలే కులం గడప దాటితే హిందువులం

### హిందూ సంఘం నాయకులు



**లక్కిరెడ్డిపల్లి జనవరి 24 ప్రజా జ్యోతి :** లక్కిరెడ్డిపల్లె మండలం లో జనవరి 25 వ తేదీన ఆదివారం 10 గంటల నుండి ఒంటిగంట వరకు స్థానిక పి జి ఆర్ కన్వెన్షన్ హాల్ నందు హిందూ బంధువుల హిందూ సమ్మేళనాని జయప్రదం చేయాల్సిందిగా హిందూ సంఘ నాయకులు పిలుపునిచ్చారు ముఖ్య అతిథిగా డాక్టర్ శ్రీ నాగేశ్వరరావు విశ్వహిందూ మహాసంగ్ బారత్ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు ముఖ్య వక్తలుగా శ్రీ బండి బాలాజీ హిందూ చైతన్య వేదిక ప్రాంత సహ సంయోజక్ పాల్గొంటారని తెలిపారు హిందూ బంధువులారా భారతదేశశీ వేద భూమి కర్మభూమి, పుణ్యభూమి, మరియు పవిత్ర భూమి “సర్వే భవంతు సుఖినో,” అనగా సృష్టిలో ఉన్న అన్ని జీవరాసులు సుఖంగా ఉండాలని ప్రార్థన చేసేది ఒక్క హిందువే “రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ “ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా హిందూ సమ్మేళనం వైభవంగా నిర్వహించాలని హిందూ సమ్మేళనా సమితి నిర్ణయించడమైనది కులం ఇంటి వరకే పరిమితం గడప దాటితే మనమంతా హిందువులం అనే భావన, నిర్మాణం చేయడం మన దేవాలయాల వ్యవస్థను పరిరక్షించుకోవడం సామాజిక సమరసతను నిర్మాణం చేయడం కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడం ఈ సమ్మేళన ముఖ్య ఉద్దేశం అని తెలిపారు ఈ కార్యక్రమానికి సకుటుంబ సమేతంగా విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా సంఘ నాయకులు కోరారు.

# బీహార్ మాజీ ముఖ్యమంత్రి భారతరత్న జన నాయక్ శ్రీ కర్పూరి ఠాకూర్ జయంతి



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు:** శుక్రవారం సాయంత్రం పామిడి బీజేపీ కార్యాలయం లో నిర్వహించారు. సందర్భంగా ఆమహానియూని చిత్ర పటానికి పుష్పంజలి ఘటించి నివాళులు అర్పించరు. ఈ సందర్భంగా అయన మచ్చలేని రాజకీయ నాయకుడని, స్వాతంత్ర ఉద్యమంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని 26నెలలు జైలు జీవితం అనుభవించారాని బీజేపీ మండల అధ్యక్షులు అంజి నాయక్ తెలిపారు. గాంధీ జీ పట్ల ఆకార్షితులై స్వాతంత్ర్య ఉద్యమం పాల్గొన్నారని తెలిపారు ఎందరో బీహార్ నాయకులకు ఆదర్శ ప్రాయుడు అయన అన్నారు

# కొమ్ముచిక్కాల లో వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం, గ్రామోత్సవం





**పాలకొల్లు /పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జనవరి 23.:** పోడూరు మండలం కొమ్ముచిక్కాల లో వేంచేసి యున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద జరుగుతున్న ద్వాదశ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజయిన శనివారం స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ గారి అల్లుడు ఎస్ సంతోష్ రెడ్డి, హేమచంద్ర దంపతులు వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం ఖండవిల్లి సూర్యనారాయణ ఆచార్యులు బిక్కవోలు కేశవ రామాచార్యులు ఆధ్వర్యంలో శ్రీవారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. తొలుత సంకల్పం, పుణ్యాహవాచకం నిర్వహించారు. అనంతరం ప్రధాన హోమాలు, పాలిక నవ కుంభార్చన, మంత్రపుష్పాలు సమర్పించారు. కళ్యాణం జరిపిన పిదపవైభవంగా గ్రామోత్సవం జరిపారు.శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్లను ఆకర్షణీయంగా అలంకరించిన వాహనంపై ఉంచి మేళ తాళాలు,మంగళ వాయిద్యాలు, కోలాటం నృత్యాల నడుమ గ్రామోత్సవం జరిపారు. స్వామివారి కళ్యాణోత్సవం, గ్రామోత్సవంలలో మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, అనంతలక్ష్మి దంపతులు, పితాని గిరిధర్ గోపాల కృష్ణ,పావని దంపతులు, పితాని వెంకట్ సురేష్, నాగ సాహిత్య దంపతులు, పితాని భానుచందర్ నాగ స్వాతి దంపతులు పాల్గొనగా, వారితో పాటు స్వామివారిని దర్శించుకునేందుకు గ్రామ ప్రముఖులు, స్వామి వారి భక్తులు మహిళలు కూటమి నాయకులు గ్రామ ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా రాతి ధూలం పోటీలు.

### రాతిదూలం లాగుడు పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన ధర్మతేజ.

### మొదటి బహుమతి ముప్పై వేలు కైవసం చేసుకున్న తోపుదుర్తి వృషభాలు.



**కళ్యాణదుర్గం : జనవరి 24,(ప్రజా జ్యోతి). :** కుందుర్పి మండల కేంద్రంలో జరుగుతున్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా రాతిదూలం లాగుడు పోటీలలో విజేతలకు మొదటి బహుమతిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు 30 వేలను స్పాన్సర్ చేయగా తోపుదుర్తి వృషభాలు మొదటి బహుమతి గెలిచాయి,రెండవ బహుమతిని ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం స్పాన్సర్ చేయగా మద్దలచెరువు వృషభాలు గెలిచాయి,మూడవ బహుమతిని బళ్లారి వృషభాలు గెలువగా,నాలుగవ బహుమతి గార్లదిన్నె వృషభాలు గెలిచాయి గెలిచిన విజేతలకు టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ గారు,మండల టీడీపీ నాయకులతో కలసి అందజేయడం జరిగింది.

# స్వచ్ఛ రథం వాహనం ద్వారా 16 రకాల నిత్యవసర సరుకులు.



**ముత్తుకూరు, జనవరి 24 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ రథం వాహనం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలు 16 రకాల నిత్యవసర సరుకులు పొందే అవకాశం ఉందని జిల్లా పంచాయతీ అధికారులు తెలియజేశారు. శనివారం పిడతా పోలూరు గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి వసుమతి స్వచ్ఛ రథం వాహనాన్ని ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ తో పాటు అధికార పార్టీ నాయకులు హాజరయ్యారు. ఎంపీడీవో నాగమణి, ఇన్చార్జి పంచాయతీ అభివృద్ధి అధికారి ప్రసాద్ రెడ్డి, గ్రామస్తులు విచ్చేశారు. జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడారు. ఈ వాహనం ద్వారా ప్రజల నుంచి ఇనుము ,పేపర్లు ,పుస్తకాలు, అట్టపెట్టెలు ,ప్లాస్టిక్, గాజు బాటిల్లు , స్టీల్, అల్యూమినియం తీసుకుంటారని అన్నారు. అందుకు ప్రతిగా ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు కొబ్బరి నూనె బాటిళ్లు, సర్ఫ్ ప్యాకెట్లు, సబ్బులు, టీ పొడి ,కాఫీ పొడి, కంఫర్ట్, లేస్ ప్యాకెట్లు, పేస్టు, ఉల్లిపాయలు , బ్రష్ లు, పెన్నులు, పెన్సిల్లు, గోధుమపిండి, వేరుశనగపప్పు, కంది, మినుము పప్పులు లాంటివి వస్తువులు ఇస్తారని జిల్లా పంచాయతీ అధికారి పేర్కొన్నారు. తద్వారా గ్రామాల పరిశుభ్రంగా ఉంటాయన్నారు. మండలంలోని 20 పంచాయతీల్లో ఒక్కో వారం ఒక్కో గ్రామంలో షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛ రథం వస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# 16వ ఓటరు జాతీయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించిన తహసిల్దార్ బాలకిషన్..





**కంబదూరు జనవరి 24(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,:** కంబదూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు 16వ ఓటరు జాతీయ దినోత్సవం సందర్భంగా , విద్యార్థులకు స్థానిక తహసీల్దార్ బాలకిషన్ శనివారం అవగాహన కల్పించారు.ప్రజాస్వామ్యం లో ఓటు అనేది కీలకమని ,వజ్రాయుధం అని ఆయన విద్యార్థులకు తెలియజేశారు..18 సంవత్సరాలు నిండిన. ప్రతి యువతి ,యువకుడు ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు..ఓటు ద్వారానే ప్రజాప్రతినిధులను ఎన్నుకుని , ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకుని , పాలన కొనసాగించుకుంటున్నామని ఆయన అన్నారు..అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అనుచరించి హక్కులను వినియోగిస్తూ, బాధ్యతలను, విధులను నిర్వర్తిస్తూ ఒక పౌరుడి గా మెలుగుతున్నామని ఆయన అన్నారు..ప్రజాస్వామ్యం లో ఓటు అవశ్యకత అనే అంశం పట్ల వ్యాసరచన పోటీలను నిర్వహించి , ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్ లు పంపిణీ చేశారు.అంతకు ముందు విద్యార్థుల చేత ఓటరుడి ప్రతిజ్ఞ చేయించారు

## తాటియాకుల గూడెంలో ఘనంగా 'భారత రత్న' కర్పూరి ఠాగూర్ జయంతి వేడుకలు

వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక సమానత్వానికి కర్పూరి ఠాగూర్ చేసిన కృషి చిరస్మరణీయం.

కర్పూరి ఠాగూర్ వంటి మహనీయుడికి 'భారత రత్న' దక్కడం దేశంలోని అణగారిన వర్గాలందరికీ గర్వకారణం.



**జనవరి..24( ప్రజాజ్యోతి /జీలుగుమిల్లి) :** పేదల పక్షపాతి, సామాజిక న్యాయ పోరాట యోధుడు, భారత రత్న జననాయక్ కర్పూరి ఠాగూర్ జయంతి వేడుకలు ఏలూరు జిల్లా పోలవరం నియోజవర్గం జీలుగుమిల్లి మండల కేంద్రంలోని తాటియాకుల గూడెం గ్రామంలో అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాన్ని జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మామిళ్ళ బలరాం మరియు జీలుగుమిల్లి మండల బీజేపీ అధ్యక్షులు గుడ్ల రాంబాబు సంయుక్తంగా పర్యవేక్షించారు.?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కర్పూరి ఠాగూర్ జీవితం నేటి తరానికి ఆదర్శమని కొనియాడారుసామాజిక విప్లవకారుడు అణగారిన వర్గాల కోసం, వెనుకబడిన జాతుల హక్కుల కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు కర్పూరి ఠాగూర్ అని వారు పేర్కొన్నారు.? ముఖ్యమంత్రిగా పనిచేసినప్పటికీ ఎంతో నిరాడంబరంగా జీవించి, అవినీతి రహిత రాజకీయాలకు ఆయన నిలువుటద్దంగా నిలిచారని గుర్తుచేశారు.ప్రధాని నరేంద్ర మోదీ గారు కర్పూరి ఠాగూర్ సేవలను గుర్తించి 'భారత రత్న' ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఇది బహుజన వర్గాలకు దక్కిన గౌరవమని అభివర్ణించారు. ఈ ?కార్యక్రమంలో పాల్గొన్న వారు భోగి సురేష్, మేకల వంశీ, మామిళ్ళ మహేష్, కిరణ్,? కర్పూరి ఠాగూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, ఓబీసీ మోర్చా ప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు గ్రామస్థాయిలో అమలయ్యేలా చూడాలి: గుండుమల తిప్పేస్వామి



**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 24: మడకశిర ఇన్చార్జ్ :** మడకశిర పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఉపాధి హామీ పథకం అధికారుల సమీక్ష సమావేశంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో చేపడుతున్న అభివృద్ధి పనులు క్షేత్రస్థాయిలో గ్రామాల వరకు చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి, పనుల నాణ్యతపై దృష్టి పెట్టాలని సూచించారు.అంతేకాక, మడకశిర పట్టణంలోని అభిమన్యు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలను గుండుమల తిప్పేస్వామి అందజేశారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ నాగేంద్ర, మండల కన్వీనర్ నాగరాజు, సింగిల్ విండో అధ్యక్షుడు గణేష్, క్లస్టర్ ఇంచార్జ్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లాను కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి - జిల్లా కలెక్టర్




**జనవరి 24 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా, వైఎస్ఆర్ కడప జిల్లాను కాలుష్య రహిత స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా, రాజంపేట నియోజకవర్గం కూచివారిపల్లె గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో జిల్లాలోనే మొట్టమొదటి "స్వచ్ఛ రథం"ను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా కూచివారిపల్లె గ్రామపంచాయతీలో నిర్వహణలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని రాజంపేట సబ్ కలెక్టర్ భావన తో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. అనంతరం కార్యాలయం వద్ద స్వచ్ఛ రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. తదుపరి స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు.

# బద్వేల్ లో ఘనంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం






**బద్వేల్ జనవరి 24 (ప్రజా జ్యోతి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి ఆర్డీవో చంద్రమోహన్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి అర్బన్ సిఐ లింగప్ప పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని వారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయడంతో పాటు ప్రతి ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. బద్వేల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కూరగాయల మార్కెట్ ఎదురుగా గల పబ్లిక్ టాయిలెట్ లను పరిశీలించి పరిశుభ్రతపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని డిపార్ట్మెంట్ అధికారులు, మేధావులు, స్వయం సహాయక సంఘాలు స్వచ్ఛంద సంస్థలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతకు నాంది,స్వచ్ఛ రథం ప్రారంభించిన - ఎమ్మెల్యే పుట్టా



**చాపాడు/దువ్వూరు,జనవరి 24 ( ప్రజా జ్యోతి)** చాపాడు మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద స్వచ్ఛ రథాన్ని జెండా ఊపి శనివారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించారు.మైదుకూరు నియోజకవర్గ నందు "పైలట్" ప్రాజెక్ట్ క్రింద చాపాడు మండలం మరియు దువ్వూరు మండలం ఎంపిక కాబడ్డాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా మాట్లాడుతూ, సుపరిపాలనకు నిదర్శనం.స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర లక్ష్యసాధనకు మార్గం చెత్త నుంచి సంపద సృష్టించడం.ఇంట్లో ఉన్న వ్యర్థాలు ఇస్తే, ఉపయోగపడే వస్తువులు ఇస్తున్న స్వచ్ఛ రథం ప్రగతి పథంలో పయనిస్తోందని ఎమ్మెల్యే అన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఇంటింటా ఉత్పత్తి అయ్యే పొడి చెత్తను స్వచ్ఛ రథం ద్వారా సేకరించి, పునర్వినియోగానికి పంపడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల అభివృద్ధికి సాధ్యమవుతుందన్నారు. ఈ రోజు నుంచి బాపట్ల నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలకు స్వచ్ఛ రథం సేవలు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు.స్వచ్ఛ రథం ద్వారా ఇనుము, పేపర్లు, పుస్తకాలు, అట్టపెట్టెలు, ప్లాస్టిక్ బాటిళ్లు, మందు బాటిళ్లు, స్టీల్ వస్తువులు, అల్యూమినియం తదితర పొడి చెత్తను అందజేయవచ్చని చెప్పారు. చెత్తను అందజేసిన వారికి అవసరమైన సరుకులు అందించే విధంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు.గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత పెరగాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. స్వచ్ఛతతోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో సేవల పై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో చాపాడు,దువ్వూరు ఎంపీడీఓ లు కిషోర్, సుబ్బారెడ్డి లు, తహసీల్దార్ రమ కుమారి,దువ్వూరు ఈఓపిఆర్డి హరికృష్ణ, మైదుకూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్,దువ్వూరు,చాపాడు తెదేపా మండల కన్వీనర్లు బోరెడ్డి వెంకట రమణారెడ్డి,అన్నవరం సుధాకర్ రెడ్డి,దువ్వూరు తెదేపా పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు, దువ్వూరు సొసైటీ చైర్మన్ పోలు రామ్ మోహన్ రెడ్డి,దువ్వూరు తెదేపా నాయకులు పొలిమేర రవీంద్ర రెడ్డి, కారపు రెడ్డి సంజీవ రెడ్డి,అందె శ్రీను ,పఠాన్ బందె ఖాన్,పుట్టా ప్రభాకర్, చాపాడు తెదేపా నాయకులు ముని శేఖర్ రెడ్డి,గురివి రెడ్డి,సుబ్బారెడ్డి,అక్బర్ సలీమ్ మరియు చాపాడు, దువ్వూరు మండలాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి వెల్లువ ఎంపీ గారి కృషి అమోఘం

- కాకి లక్ష్మి ఎంపీ పుట్టా మహేష్ యాదవ్‌కు రాజవరంలో ఘన స్వాగతం ఎస్టీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మి

గిరిజన యువతకు ఉపాధి కల్పించేలా ఆయుధ కర్మాగారం ఏర్పాటు పై ప్రకటన.

రాజవరం జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ల అందజేత.



**జనవరి..24..( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి ):** ఎంపీ పుట్టా మహేష్ యాదవ్?కు ఘన స్వాగతం పలికిన ఎస్టీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మి– రాజవరంలో అభివృద్ధి పనుల సందడి గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలే లక్ష్యం.ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్?కు కొయ్యలగూడెం మండలం రాజవరం గ్రామంలో ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మి ఎంపీకి శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలో త్వరలోనే ఆయుధ కర్మాగారం వంటి భారీ కంపెనీలు ప్రారంభం కాబోతున్నాయని, దీనివల్ల స్థానిక గిరిజన యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని కాకి లక్ష్మి ఆశాభావం వ్యక్తం చేశారువిద్యకు ప్రాధాన్యత: రాజవరం జడ్పీహెచ్ఎస్ ( జడ్పీహెచ్ఎస్ ) పాఠశాల విద్యార్థులకు ఎంపీ ద్వారా కంప్యూటర్లు అందజేయడం అభినందనీయమని, ఇది డిజిటల్ విద్యకు ఎంతో దోహదపడుతుందని ఆమె కొనియాడారు.మౌలిక సదుపాయాలు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గిరిజన గ్రామాల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు మరియు రక్షిత మంచినీటి సౌకర్యాలు వంటి దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతున్నాయని పేర్కొన్నారు.

?కూటమి ప్రభుత్వం గ్రామ గ్రామాన అభివృద్ధి ఫలాలను అందిస్తోందని, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎంపీ గారు ప్రత్యేక చొరవ చూపుతున్నారని ఆమె ఈ సందర్భంగా వివరించారు.రాజవరంలో ఎంపీ పుట్టా మహేష్ యాదవ్‌కు బ్రహ్మరథం పట్టిన ఎస్టీ కమిషన్ మెంబర్ కాకి లక్ష్మి ?గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి వెల్లువ.. త్వరలో ఆయుధ కర్మాగారం ఏర్పాటు కాకి లక్ష్మి. రాజవరం జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు ఎంపీ ద్వారా కంప్యూటర్లు అందజేయడం అభినందనీయమని, ఇది డిజిటల్ విద్యకు ఎంతో దోహదపడుతుందని ఆమె కొనియాడారు.?కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గిరిజన గ్రామాల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు మరియు రక్షిత మంచినీటి సౌకర్యాలు వంటి దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతున్నాయని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం గ్రామ గ్రామాన అభివృద్ధి ఫలాలను అందిస్తోందని, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎంపీ గారు ప్రత్యేక చొరవ చూపుతున్నారని ఆమె ఈ సందర్భంగా వివరించారు.?రాజవరంలో ఎంపీ పుట్టా మహేష్ యాదవ్? బ్రహ్మరథం పట్టిన ఎస్టీ కమిషన్ మెంబర్ కాకి లక్ష్మిగిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి వెల్లువ.. త్వరలో ఆయుధ కర్మాగారం ఏర్పాటు కాకి లక్ష్మి?ఎంపీ చొరవతో మారుతున్న గిరిజన గ్రామాల రూపురేఖలు.

## బాపట్లలో ఘనంగా డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన కార్యక్రమం

వెయ్యి మంది విద్యార్థులతో వాకథాన్




**బాపట్ల జనవరి 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** డ్రగ్స్? వినియోగం కేవలం సామాజిక నేరం మాత్రమే కాకుండా జాతీయ భద్రతకు కూడా ముప్పు అని ఏపీ ఈగల్ చీఫ్ ఐజీపీ అకే.రవికృష్ణ ఐపీఎస్ అన్నారు. బాపట్ల పట్టణంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.బాపట్ల టౌన్ అంబేద్కర్ సెంటర్ నుంచి ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ వరకు వెయ్యి మంది విద్యార్థులతో నిర్వహించిన వాకథాన్? ను జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్?లో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఈగల్ చీఫ్ ఐజీపీ రవికృష్ణ మాట్లాడుతూ, దేశాన్ని ప్రేమించే ఏ వ్యక్తి కూడా డ్రగ్స్?ను ముట్టుకోరు అనే సందేశంతో ఈగల్ వ్యవస్థ రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. డ్రగ్స్ ద్వారా వచ్చే డబ్బు ఉగ్రవాదానికి ఉపయోగపడుతున్న విషయాన్ని యువత గమనించాలన్నారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితం మాత్రమే కాదు, దేశ భద్రతకే ప్రమాదమని హెచ్చరించారు. డ్రగ్స్ లేదా గంజాయిపై సమాచారం ఉన్న వెంటనే ఏపీ ఈగల్ టోల్?ఫ్రీ నంబర్ 1972కు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ, డ్రగ్స్?, గంజాయి నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ (ఈగాల్) సంస్థ ఆధ్వర్యంలో కఠిన చర్యలు చేపడుతోందన్నారు. బాపట్ల జిల్లాలో ఇప్పటి వరకు 2,000కు పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. గంజాయి సేవించిన, నిల్వ చేసిన, రవాణా చేసిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి నిరోధంలో బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని, కీ పర్ఫామెన్స్ ఇండెక్స్ (కేపీఐ)లో అగ్రగామిగా నిలిచినట్లు తెలిపారు.బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, డ్రగ్స్?కు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం కుటుంబాలు, సమాజంతో పాటు దేశ సంస్కృతి, భద్రతపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు.చివరిగా ఈగల్ ఎస్పీ మహేశ్వర రాజు ఐపీఎస్ విద్యార్థులతో డ్రగ్స్ వద్దు బ్రో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అదనపు ఎస్పీ గోగినేని రామాంజనేయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఈగల్ సెల్ సభ్యులు, ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో వీఆర్ఓ లాలప్ప...




**డోన్ ప్రజా జ్యోతి:** డోన్ లో రెండు నెలల్లో నే ఇద్దరు అధికారులు లంచం తీసుకుంటూ ఏ.సి.బి అధికారులకు పట్టుబడ్డారు.... అది మరవక ముందే ఇంకో వీఆర్వో లంచగొండి లాలప్ప పట్టు పడడం విశేషం. శనివారం కర్నూల్ ఏసీబీ డిఎస్పి సోమన్న వారి సిబ్బంది కలిసి వీఆర్వో లాలప్ప ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే డోన్ పట్టణంలోని ఉడువలపాడు గ్రామానికి చెందిన రైతు నాగేంద్ర సర్వేనెంబర్ 114/జి పొలాన్ని ముటేషన్ చేయించుకోవడం కోసం వీఆర్వో లాలప్ప ను సంప్రదించాడు.. ముటేషన్ చేయించిన తరువాత 40,000/- రూపాయల లంచం డిమాండ్ చేయగా 25,000/- రూపాయలకు డబ్బులు ఇస్తానని రైతు ఒప్పుకున్నాడు. శనివారం నాగేంద్ర రైతు మధ్యవర్తి రమణయ్య ను కలిసి 25,000/- రూపాయలు లంచం ఇవ్వగా అవి తీసుకొని వీఆర్వో లాలప్పకు మాధవ హెయిర్ స్టైల్ నందు ఇవ్వగా ఏసిపి డిఎస్పి సోమశేఖర్ సాయంత్రం రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఈ దాడులలో కర్నూలు ఏ.సి.పి సీఐ లు కృష్ణయ్య, రాజ ప్రభాకర్ సిబ్బంది నిర్వహించారు...

# లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి...!!!



**జి.కొండూరు:(జనవరి 24,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి కొండూరు మండల పరిధిలోని చెరువు మాధవరం గ్రామానికి చెందిన చెన్నం శెట్టి సాంబశివరావు అనే వ్యక్తి ని ఎస్సిపిఎల్ రోడ్ కాంట్రాక్టర్ యజమాని లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో అతి దారుణంగా లారితో తొక్కించడం తో అక్కడికక్కడే మృతి చెందాడు.వివరాలు ప్రకారం...చెరువు మాధవరం గ్రామంలో కేజీవీబి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి.ఈ రోడ్డుకు నిర్మాణానికి ఉపయోగించే మెటల్ అన్లోడ్ చేసే క్రమంలో ఒక్కసారి లారీ వెనకకు వేగంగా దూసుకొచ్చింది.ఈ క్రమంలో అటుగా వస్తున్న చెరువు మాధవరం గ్రామానికి చెందిన చెన్నం శెట్టి సాంబశివరావు (60)పై లారీ ఎక్కి దిగడంతో అక్కడికక్కడే ఆయన మృతి చెందారు.ప్రమాదానికి కారణం లారీ డ్రైవర్ నిర్లక్ష్యమేనని స్థానికులు చెబుతున్నారు. ప్రమాదానికి కారణమైన లారీని మరియు డ్రైవర్ను జి. కొండూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# అంగన్వాడి కార్యకర్త, సహాయకురాలు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం....!!


ప్రచురణ నిమిత్తము

**జి.కొండూరు:(జనవరి 24,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం జి కొండూరు, వెలగలేరు ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త, సహాయకురాలు పోస్టులకు దరఖాస్తులను అర్హత గల అభ్యర్థుల నుండి స్వీకరిస్తున్నట్లు సూపర్వైజర్లు డి .జోజి కటాక్షం, ఐ.అన్నమ్మ లు శనివారం తెలిపారు.జి కొండూరు,వెలగలేరు సెక్టార్ పరిధిలోని దుగ్గిరాల పాడు.2 గ్రామంలో బి సి డి అభ్యర్థి అంగన్వాడి కార్యకర్తకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.అలాగే ఈ క్రింది తెలిపిన గ్రామాలలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ సహాయకురాలు పోస్టులకు కూడా అర్హత గల మహిళ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కోడూరు బి సి డి మహిళా ,కే కంద్రిక జనరల్ మహిళ, చిన్న నందిగామ-1 ఎస్సీ గ్రూపు సి మహిళ కు రిజర్వేషన్ కేటాయించమన్నారు. వెలగలేరు -2ఎస్సీ గ్రూపు సి, దుగ్గిరాలపాడు సెంటర్ కు బి సి డి మహిళ. గడ్డమడుగు లోయ గాంధీ క్యాంప్ మరియు పినపాక సెంటర్ కు ఎస్సీ సి మహిళ అభ్యర్థికి రిజర్వేషన్ కల్పించినట్లు జోజికటాక్షం, అన్నమ్మ లు తెలిపారు. ఆయా పోస్టులకు దరఖాస్తులు చేసుకునే మహిళా అభ్యర్థులు అందరూ ఆయా గ్రామాలకు చెందినవారై ఉండాలన్నారు వారంతా పదో తరగతి పాస్ అయి ఉండాలన్నారు. ది 1.07-.2026 వరకు 21 నుండి 30 సంవత్సరాల వరకు వయస్సు కలిగి ఉండాలన్నారు. అంగన్వాడీ కార్యకర్త, సహాయకురాలు పోస్టులకు దరఖాస్తు చేసుకునే ఎస్సీ, ఎస్టీ, బీసీ, అభ్యర్థులంతా జి కొండూరు తహసిల్దార్ వారు ధ్రువీకరించిన కుల,ఆదాయ, ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలని వారు తెలిపారు. ఫిబ్రవరి 5వ తేదీ సాయంత్రం 5 గంటలు లోపు మైలవరంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని అంగన్వాడి సూపర్వైజర్లు జోజి కటాక్షం ,అన్నమ్మలు తెలిపారు.

# ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ పుట్టిన రోజుకు ఘనంగా ఏర్పాట్లు మెగా ఉచిత వైద్య శిబిరం



. నామా సురేంద్ర కుమార్

**తాళ్లపూడి, జనవరి 24, ప్రజాజ్యోతి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీకమిషన్ చైర్మన్ మాజీమంత్రి కె ఎస్ జవహర్ 60 వ జన్మదిన వేడుకను 26వ తేదీ సోమవారం కొవ్వూరులోని ఆయన నివాస ప్రాంగణంలో అభిమానులు అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా పేదలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా తెలుగు యువత నాయకులు నామా సురేంద్ర కుమార్ తెలియజేశారు. ఈ శిబిరంలో వివిధ హాస్పిటల్ వివిధ విభాగాలకు చెందిన వైద్యులు హాజరవుతారని అవసరమైన వారికి ఉచితంగా టెస్టులు చేసి మందులు ఇవ్వడం జరుగుతుందని కావున ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు మరియు తాళ్లపూడి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సురేంద్ర కుమార్ తెలిపారు

# పరిటాల రవి 21వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన టిడిపి నాయకులు..



**కంబదూరు జనవరి 24(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,:** కంబదూరు మండల కేంద్రం నందు ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి పరిటాల రవి,21 వ వర్ధంతి సందర్భంగా పరిటాల రవి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అనంతరం వెంకటాపురం గ్రామానికి బయలుదేరి వెళ్లిన టిడిపి నాయకులు, ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ వై పి రమేష్,సోమశేఖర్, శర్మాస్ వలి, లింగ సురేంద్ర, మాజీ ఉప సర్పంచ్ షఫీ, డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు కార్పెంటర్ మెహబూబ్, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# స్వచ్ఛతకు శ్రీకారం... బాపట్లలో 'స్వచ్ఛ రథం'కు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు జెండా ఊపారు

**బాపట్ల జనవరి 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** బాపట్ల పట్టణం కారుమూరి హనుమంతురావు కాలనీలో 'స్వర్ణాంధ్ర – – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ రథాన్ని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛతే సుపరిపాలనకు పునాది అని పేర్కొన్నారు.స్వచ్ఛాంధ్ర -- స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు చెత్తను సంపదగా మార్చడమే మార్గమని ఎమ్మెల్యే తెలిపారు. ఇంటింటా ఉత్పత్తి అయ్యే పొడి చెత్తను సేకరించి పునర్వినియోగానికి పంపడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాలు, పట్టణాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. చెత్త ఇచ్చిన వారికి అవసరమైన వస్తువులు అందించే విధంగా స్వచ్ఛ రథం కార్యక్రమం అమలులో ఉందని వివరించారు.ఇనుము, పేపర్లు, పుస్తకాలు, అట్టపెట్టెలు, ప్లాస్టిక్ బాటిళ్లు, మందు సీసాలు, స్టీల్, అల్యూమినియం తదితర పొడి చెత్తను స్వచ్ఛ రథానికి అందజేయవచ్చని చెప్పారు. ఈ రోజు నుంచి బాపట్ల నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో స్వచ్ఛ రథం సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. స్వచ్ఛతతోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయన్న సంతృప్తి వ్యక్తమవుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. గంగాధర్ గౌడ్, ఆర్.డి.ఓ. గ్లోరియా, మునిస్పల్ కమిషనర్ రఘునాథరెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, జనసేన నాయకులు విన్నకోట సురేష్, తూర్పు సత్రం చైర్మెన్ తులసీ కుమారి, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## కార్యక్రమానికి రావాలని కోరుతున్న డిప్యూటీ ఎంపీడీవో.

తిరస్కరించిన కూటమి నాయకులు.



**అనంతగిరి మండలం. జనవరి 24. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అంతగిరి మండలం. అందరి మండల పరిధి కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన స్వచ్ఛ రథం ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూటమి నాయకులను అనంతగిరి ఎంపీడీవో ప్రభాకర్ రావు అవమానించడంతోఅవమానం భరించలేక వెనక్కి తిరిగిన నాయకులను కార్యక్రమానికి రావాలని డిప్యూటీ ఎంపీడీ.వో కోరిన నాయకులు తిరస్కరించారు ఇకపైనుండి అటువంటి జరగవని తప్పనిసరిగా రావాలని కోరినప్పటికీ కూటమి నాయకులు మురళి.సుబ్బారావు రవీంద్ర.రాధిక బాబి.తీవ్రంగా వ్యతిరేకించారు. ఎంపీడీవో తీరుకు వ్యతిరేకంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం నాడు నిరసన కార్యక్రమం చేపడతామని అధికారికి సూచించారు. డిప్యూటీ ఎండిఓ ప్రధాన రహదారి వద్ద నాయకులను కలిసి మాట్లాడుతూ క్షమించి రావాలని కోరుతున్న దృశ్యం ఫోటోలు కనబడుతుంది.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



**తాళ్లపూడి,జనవరి24,ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలం రావూరుపాడు గ్రామంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు సిద్దా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ లోకేష్ నాయకత్వంలో పార్టీ, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ రేఖపల్లి ముత్యాలరావు మాట్లాడుతూ యువగళం పాదయాత్ర ద్వారా తన సత్తా చాటారన్నారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ప్రజలకు సేవ చేసేందుకు భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## లూర్దుమేరి చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే తలారి



**తాళ్లపూడి, జనవరి 24, ప్రజాజ్యో తి న్యూస్:** మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు మరియు అన్నదేవరపేట మాజీ సర్పంచ్ పులిదిండి లూర్దుమేరీ ఆదరణ కూడికలో పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కొవ్వూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త తలారి వెంకట్రావు తలారి వెంట తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, వైసీపీ సీనియర్ నాయకులు యాళ్ళ బాబురావు, సాయిస్ఫూర్తి సీఈవో గూడా విజయరాజు, గజ్జరం సర్పంచ్ గండి రాంబాబు ,ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టా శ్రీనివాస్ ,మేన్ని శేషు, గణేష్, రసూల్, రత్నబాబు జగన్,సూర్య ప్రకాష్ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు

## పాలకొల్లు టౌన్ వైసీపీ మహిళా విభాగ అధ్యక్షురాలిగా లక్ష్మి విమల.



**పాలకొల్లు ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జనవరి 23.** పాలకొల్లు టౌన్ వైసీపీ మహిళా విభాగ కమిటీ అధ్యక్షురాలిగా పెచ్చెట్టి లక్ష్మి విమల నియమితులయ్యారు. పాలకొల్లులో శనివారం జరిగిన సమావేశం లో నియోజక వర్గం ఇన్ ఛార్జి గుడాల శ్రీ హరి గోపాల రావు మాజీ డీసీఎంస్ చైర్మన్ యడ్ల తాతాజీ పాలకొల్లు టౌన్ ప్రెసిడెంట్ కోరాడ శ్రీనుల ఆధ్వర్యంలో మహిళా కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. పాలకొల్లు టౌన్ వైసీపీ మహిళా విభాగ అధ్యక్షురాలిగా లక్ష్మి విమలను కమిటీ సభ్యులు గా మరి కొంతమంది పార్టీ మహిళలను నియమించారు. న్యాయ వాది, వైఎస్ఆర్ సీపీ స్టేట్ మహిళా విభాగం ప్రధాన కార్య దర్శి కాకినాడ జిల్లా మహిళా విభాగం ఇంఛార్జి కర్రా జయ సరిత ఈ సందర్భంగా ఆహ్వానం హోటల్లో విందు ఏర్పాటు చేశారు. వైస్సార్సీపీ నాయకులు జోగి వెంకటేశ్వరరావు కెల్లా దుర్గారావు బాబీ, పలువురు మహిళా నాయకులు పాల్గొన్నారు.

# బయ్యనగూడెం అభివృద్ధికి ఎంపీ, ఎమ్మెల్యేల భగీరథ ప్రయత్నం శ్మశాన వాటిక పనులకు ఘనంగా శంకుస్థాపన.

**పల్లె ప్రగతికి కూటమి శ్రీకారం.. బయ్యనగూడెం అభివృద్ధిలో సరికొత్త అధ్యాయం!**

**మాట ఇస్తే మడమ తిప్పని కూటమి ప్రభుత్వం.. బయ్యనగూడెంలో చేతల అభివృద్ధి!**

**అభివృద్ధి పథంలో పోలవరం లో ఎంపీ, ఎమ్మెల్యేల సమిష్టి కృషితో మారుతున్న పల్లెల రూపురేఖలు.**



**జనవరి.. 24( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి) :** రాష్ట్ర అభివృద్ధికి గ్రామాలే వెన్నెముక అని, పల్లెల్లో సమగ్ర అభివృద్ధిని సాధించి "గ్రామ స్వరాజ్యం" తీసుకురావడమే కూటమి ప్రభుత్వ సంకల్పమని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. శనివారం ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం బయ్యనగూడెం గ్రామంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తో కలిసి ఆయన శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.?గ్రామ స్వరాజ్యమే మా అజెండాఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. "శ్మశాన వాటికల అభివృద్ధి అనేది కేవలం నిర్మాణం మాత్రమే కాదు, అది గ్రామ ప్రజలకు కల్పించే ఒక గౌరవప్రదమైన సౌకర్యం. ప్రతి గ్రామంలోనూ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు వంటి కనీస వసతులను మెరుగుపరుస్తూ పల్లెల రూపురేఖలు మారుస్తున్నాం" అని ఆయన వివరించారు.?సమిష్టి కృషితో నియోజకవర్గ అభివృద్ధి?ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నియోజకవర్గంలోని ప్రతి పల్లెను ఆదర్శ గ్రామంలా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కూటమి నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కారక్రమంలో కూటమి పార్టీ నాయకులు ? టిడిపి మండల అధ్యక్షులు పారేపల్లి రామారావు, జనసేన మండల ప్రెసిడెంట్ తోట రవి, బిజెపి మండల ప్రెసిడెంట్ బొలిశెట్టి వాసు. బుట్టాయగూడెం మండలం జనసేన ప్రెసిడెంట్ మెట్ట బుచ్చిరాజు, జనసేన సంయుక్త కార్యదర్శి మద్దు తేజ, ఎంపీటీసీ సుంకర రాజేష్.?మన్నిడి సాయిబాబా, శివకుమార్, కోనా కుమార్, మట్టా శ్రీను, పారేపల్లి నరేష్, వామిశెట్టి మధు, దాకరపు మధు, డాక్టర్ వెంకట్, నరాల శ్రీను, అడపా శ్రీను, చోడిపిండి సుబ్రహ్మణ్యం, సంకు మధు తదితర కూటమి కార్యకర్తలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,